Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 266 | హైదరాబాద్ | సోమవారం 10 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా సైబర్ నేరాలు

## 19 నెలల్లో వృద్ధుల నుంచి రూ.102 కోట్లు కాజేసిన కేటుగాళ్లు

## అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ పిలుపు



(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

– జూబ్లీహిల్స్‌కు చెందిన 75 ఏళ్ల విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగికి వాట్సాప్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరిట మెసేజ్ వచ్చింది. మొదట చిన్న చిన్న టాస్క్‌లతో కొంత డబ్బు ఇచ్చి నమ్మకం కుదిర్చారు. ఆ తర్వాత టెలిగ్రామ్ గ్రూప్‌లో చేర్చి, ఫారిన్ ఎక్స్ఛేంజ్ ట్రేడింగ్ పేరిట ఆశ చూపారు. స్క్రీన్‌పై నకిలీ లాభాలు చూపిస్తూ విత్‌డ్రా, ప్రాసెసింగ్ ఛార్జీల పేరుతో ఆయన వద్ద నుంచి విడతలవారీగా రూ.96 లక్షలు కొల్లగొట్టారు.

– 70 ఏళ్ల విశ్రాంత గెజిటెడ్ అధికారికి వాట్సాప్ వీడియో కాల్ చేసిన కేటుగాడు.. ముంబై పోలీస్ అధికారి అనూప్ కుమార్ శర్మగా పరిచయం చేసుకున్నాడు. బాధితుడిపై మనీ లాండరింగ్ కేసు నమోదైందని, వెంటనే అరెస్ట్ చేస్తామంటూ నకిలీ పత్రాలతో భయాందోళనకు గురిచేశాడు. బ్యాంక్ ఖాతాల తనిఖీ పేరిట ఒకే ఆర్టీజీఎస్ లావాదేవీ ద్వారా ఆయన నుంచి రూ.85 లక్షలు గుంజేశాడు.

ఇలా ఎంతో మంది సీనియర్ సిటిజన్లు తమ కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్నారు. జీవిత చరమాంకంలో ప్రశాంతంగా గడపాల్సిన వయోధికులను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు దారుణ మోసాలకు ఒడిగడుతున్నారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ పరిధిలో గత 19 నెలల కాలంలో (2025 జనవరి నుంచి 2026 జులై 31 వరకు) నమోదైన గణాంకాలను పరిశీలిస్తే సైబర్ ముఠాలు ఏ స్థాయిలో వృద్ధులను ముంచెత్తుతున్నాయో అర్థమవుతోంది. ఈ వ్యవధిలో 60 ఏళ్లు దాటిన

- మిగతా 2వ పేజీలో



## రాహుల్.. హైదరాబాద్ ఎప్పుడొస్తరు?

- ఛాత్రోం కీ గూంజ్‌ను అశోక్‌నగర్‌లోనే నిర్వహించాలి
- విద్యార్థులు, యూత్ గోడు విని.. వారిని ఎదుర్కోవాలి
- యూత్ లీడర్‌వైతే వారి సమస్యలు పరిష్కరించాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

# పదవులపై కినుక!

- కాంగ్రెస్‌లో ఎంపీ, ఎమ్మెల్యేలకే పార్టీ పదవులు
- కొందరు సీనియర్ల అసంతృప్తి
- అదనపు భారమేనన్న అభిప్రాయం
- అటు ప్రభుత్వం, ఇటు పార్టీ.. ఎలా సాధ్యమంటూ ప్రశ్నలు
- ఎన్నికల వేళ నియోజకవర్గం దాటడం కష్టమే
- కష్టపడే నేతలకు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్



హైదరాబాద్, ఆగస్టు 9 : పార్టీలో కష్టపడిన వారికి గుర్తిం పు ఎప్పుడు? పదవుల కోసం ఎదురుచూస్తున్న వారికి అవకాశం ఎప్పుడు? అని చర్చ జరుగుతున్న వేళ.. అధికార కాంగ్రెస్ లో జోడు పదవుల వ్యవహారం కొత్త వివాదానికి దారితీస్తోంది. ప్రజాప్రతినిధులుగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పార్టీ పదవులు కట్టబెట్టడంపై కొందరు సీనియర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో పనిచేసే వారికి అవకాశాలు కల్పించాల్సిన సమయంలో ఒకే వ్యక్తికి పలు బాధ్యతలు అప్పగించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు పార్టీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇప్పటికే తమ నియోజకవర్గాల్లో ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలతో నిత్యం బిజీగా ఉంటున్నారని.. అలాంటి వారికి అదనంగా పార్టీ బాధ్యతలు అప్పగిస్తే రెండు వైపులా పూర్తిస్థాయిలో న్యాయం చేయడం కష్టమవు తుందని అభిప్రాయపడుతున్నారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం పని చేసే నాయకులను గుర్తించి పదవులు ఇవ్వడం వల్ల మరింత ప్రయోజనం ఉంటుందన్న వాదన వినిపిస్తోంది.

### వీరికి పార్టీ పదవులు..

ఇటీవల కాంగ్రెస్ అధిష్టానం పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించింది. పార్టీ అనుబంధ సంఘాలకు చైర్మన్లుగా, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులుగా, పీసీసీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా నియమించింది. ఇప్పటికే టీపీసీసీ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్‌గా నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి ఉండగా, తాజాగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని టీపీసీసీ మీడియా కమిటీకి చైర్మన్‌గా అధిష్టానం నియమించింది. ఎమ్మెల్యేలు వీర్ల పల్లి శంకర్‌కు టీపీసీసీ బీసీ సెల్ చైర్మన్, కవ్వంపల్లి సత్యనారాయణకు టీపీసీసీ ఎస్సీసెల్ చైర్మన్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు టీపీసీసీ ఎస్టీసెల్ చైర్మన్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇక ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో పాటు ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, వంశీకృష్ణ, రాజ్‌ఠాకూర్, మేడిపల్లి సత్యం తదితరులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ బాధ్యతలను కట్టబెట్టింది. వీరికి అదనంగా పార్టీ బాధ్యతలు కూడా అప్పగించడంతో పలువురు సీనియర్లతో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

### ఎన్నికల వేళ ఇబ్బందులే..

ప్రజాప్రతినిధులకు జోడు పదవులు

- మిగతా 2వ పేజీలో



## ప్రతిష్టంభనకు తెరపడేనా?

### పార్లమెంట్ వర్షాకాల సెషన్‌లో మిగిలింది నాలుగు రోజులే

### 15 రోజుల్లో లోక్‌సభ పనిచేసింది 15.36 గంటలు మాత్రమే

న్యూఢిల్లీ, జూలై 16: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు చివరి అంకానికి చేరుకున్నాయి. తీవ్ర ఆందోళనల కారణంగా దాదాపుగా ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే రెండు వారాల సమయం గడిచిపోయింది. ఈ సెషన్‌లో ఇక మిగిలింది కేవలం నాలుగు రోజులు మాత్రమే. ప్రభుత్వానికి, ప్రతిపక్షాలకు మధ్య ప్రతిష్టంభన తారస్థాయికి చేరడంతో సభా కార్యకలాపాలు సజావుగా సాగడం కష్టమేనని

-2వ పేజీలో



## ప్రధాన న్యాయమూర్తులుగా నలుగురు జడ్జీలు

### సుప్రీం కొలీజియం సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : నలుగురు న్యాయమూర్తులను వేర్వేరు రాష్ట్రాల హైకోర్టుల్లో ప్రధాన న్యాయమూర్తులుగా నియమించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలిజీయం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. కొలీజియం ఈ నెల 6న సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తిగా పని చేస్తున్న వి.కామేశ్వర్ రావును పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, బాంబే హైకోర్టులో

-2వ పేజీలో



## 'తృణమూల్' అధినేత్రి మమతకు చేదు అనుభవం

- బిజ్‌పూర్‌లో కాన్వాయ్‌పై దాడి
- కోడిగుడ్లు, చెప్పులు విసిరిన ఆందోళనకారులు
- పోలీసులపై మమత ఆగ్రహం

కోల్‌కతా, ఆగస్టు 9: మృతి చెందిన టీఎంసీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళుతుండగా పశ్చిమ బంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ కారుపై రాళ్లదాడి జరగడం తీవ్ర కలకలం రేపింది. ఆదివారం మమత కారుపై ఉత్తర 24 పరగణాల జిల్లా బిజ్‌పూర్ సమీపంలో జరిగిన ఈ దాడితో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అవినీతి ఆరోపణలపై పోలీసు కస్టడీలో అస్వస్థతకు గురై టీఎంసీ కార్యకర్త బిర్జు కియోత్ మృతి చెందాడు. దీనికి పోలీసులు గుండెపోటే కారణమణగా, కస్టడీలో హింసించి చంపారని టీఎంసీ ఆరోపించింది. ఈ మృతిపై అత్యున్నత న్యాయస్థానంతో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. హాలిషర్‌లో కియోత్ ఇంటికి మమత బెనర్జీ వెళుతుండగా

- మిగతా 2వ పేజీలో



-2లో

## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం

- క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాటానికి సిద్ధంకండి
- పార్టీ శ్రేణులకు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ పిలుపు
- గాంధీభవన్‌లో ఘనంగా క్విట్ ఇండియా దినోత్సవం.. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్ హాజరు



## 'పెద్ది' కుటుంబానికి కేసీఆర్ పరామర్శ

-2లో

### రూ.2.25 కోట్ల ఆర్థికసాయం అందజేత

వరంగల్: వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను భారాస అధినేత కేసీఆర్ ఆదివారం పరామర్శించారు. పలువురు పార్టీ నాయకులతో కలిసి సుదర్శన్‌రెడ్డి స్వగ్రామమైన నల్లబెల్లికి సాయంత్రం 4 గంటల సమయంలో కేసీఆర్

- మిగతా 2వ పేజీలో

# ప్రతిష్టంభనకు తెరపడేనా?

(మొదటి పేజీ తరువాయి)

అంటున్నారు. పరీక్షల అక్రమాలు, పేపర్ లీకేజీలపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల లాఠీచార్జి, పెల్లెట్ గన్స్ ప్రయోగంపై హోం మంత్రి అమిత్ షా లోక్‌సభలో స్పష్టమైన ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. అయోధ్య రామమందిర విరాళాల చోరీ అంశంపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే సభకు ఏ మంత్రి వచ్చి జవాబు చెప్పాలో ప్రతిపక్షాలు నిర్ణయించలేవని అధికార పక్షం తేల్చిచెప్పడంతో సభలో నిరసనల పర్వం కొనసాగుతోంది.

నిరసనలు, నినాదాల నడుమ లోక్‌సభలో 8 బిల్లులకు ఆమోదముద్ర పడింది. లోక్‌సభకు కేటాయించిన మొత్తం 90 పనిగంటల్లో సరిగ్గా నడిచింది కేవలం 15 గంటల 36 నిమిషాలు మాత్రమే. ఈ సమయంలోనూ సింహభాగం, దాదాపుగా 11 గంటలు ఒక్క పరీక్షల అక్రమ మార్గాల నివారణ సవరణ బిల్లు'పై చర్చకే వెచ్చించారు. ఈ బిల్లుపై 48 మంది ఎంపీలు మాట్లాడారు. మిగిలిన 7 ఇతర ముఖ్యమైన బిల్లులను విపక్షాల నినాదాలు, ఆందోళనల మధ్య సమగ్ర చర్చ లేకుండా కేవలం 36 నిమిషాల వ్యవధిలోనే సభ ఆమోదించేసింది. రాజ్యసభ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. 15 రోజుల్లో ఎగువ సభ కేవలం 24.21 గంటలు మాత్రమే సమావేశమైంది.

ఈ చివరి నాలుగు రోజుల్లో మరో 7 కీలక బిల్లులను ఆమోదింపజేసుకోవాలని కేంద్రం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ (ఎఫ్‌సీఆర్‌ఏ) సవరణ బిల్లు, ట్రిబ్యునళ్ల సంస్కరణల బిల్లు, 'గనులుఖనిజాల అభివృద్ధి సవరణ బిల్లు, 'నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బిల్లు, 'కేరళ పేరు మార్పు బిల్లు'ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉంది. రాజ్యసభలో 'బ్యాంకర్స్ బుక్స్ ఎవిడెన్స్ బిల్లు', 'పన్నుల సవరణ బిల్లు'లను ఆమోదింపజేసుకోవాలని భావిస్తోంది. కీలక బిల్లులేవీ సోమవారం సభలో ప్రవేశపెట్టే అవకాశం లేదు. ముఖ్యంగాఎఫ్‌సీఆర్‌ఏ బిల్లును అనుమతించేదే లేదంటూ కాంగ్రెస్ స్పష్టం చేస్తోంది. 10, 11, 12వ తేదీల్లో సభకు తప్పనిసరిగా హాజరుకావాలంటూ కాంగ్రెస్ తమ ఎంపీలకు విప్ కూడా జారీ చేసింది. సభలో చోటుచేసుకుంటున్న జాప్యాన్ని, రచ్చను నివారించేందుకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాన్ధీతో రెండుసార్లు భేటీ అయ్యారు.

## 'తృణమూల్' అధినేత్రి మమతకు చేదు అనుభవం

(మొదటి పేజీ తరువాయి)

కారును చుట్టుముట్టిన నిరసనకారులు బురద, నీళ్ల సీసాలు, కోడిగుడ్లు, చెప్పులు విసిరారు. భారీ ఎత్తున ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. మమత కాన్వాయ్‌ను ఆ ప్రాంతం నుంచి పంపించి వేశారు. సురక్షిత ప్రాంతానికి వచ్చిన మమత మీడియాతో మాట్లాడుతూ.. తన వాహనంపై రాళ్లు విసిరారని అద్దాలు తెరిచి ఉంటే తన తల పగిలేదని ఆరోపించారు. పోలీసుల కళ్లెదుటే అసాంఘిక శక్తులు విజృంభిస్తున్నా ఏమీ చేయలేని దుస్థితిలో వారున్నారని ఆరోపించారు. పోలీసులు బీజేపీ నిరసనకారులకు రక్షణ కల్పిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య ఈ దాడిని ఖండించారు.

## పదవులపై కినుక!

(మొదటి పేజీ తరువాయి)

అదపు భారమే తప్పా.. పార్టీకి ఒరిగేదేమీ ఉండదనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. ప్రధానంగా ఎంపీలు అటు ఢిల్లీలో, ఇటు తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూనే కార్యకర్తలకు అందుబాటులో ఉండాల్సి ఉంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో వారికి పార్టీ బాధ్యతలు కూడా అప్పగించడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని, కార్యకర్తలకు అందుబాటులో ఉండటం కష్టమవుతుందన్న అభిప్రాయం క్యాడర్‌లో వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో సొంత నియోజకవర్గాలకే పరిమితం కావాల్సి వస్తుందని, పార్టీ శ్రేణులను అప్రమత్తం, సమన్వయం చేయడం కష్టంగా ఉంటుందని పలువురు నేతలు పేర్కొంటున్నారు. ఒక వేళ తప్పనిసరిగా సొంత నియోజకవర్గం దాటి వెళ్లాల్సి వస్తే స్థానికంగా రాజకీయ పరిణామాలు ప్రభావితమయ్యే అవకాశం ఉంటుందన్నది వారి వాదన. ఒక్కరికే రెండుమూడు పదవులు అప్పగించడం కంటే.. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో ఇలాంటి సమయంలో ఒక్కో నాయకుడికి జోడు పదవులు ఇవ్వడం కంటే.. పార్టీ పరంగా కష్టపడి పనే చేసేవారిని గుర్తించి బాధ్యతలు అప్పగిస్తే సంస్థాగతంగా పార్టీకి మేలు జరుగుతుందని, క్యాడర్‌లో ఉత్సాహం పెరుగుతుందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. భవిష్యత్తులో పార్టీ పదవులు, లేదా ఇతర పదవుల భర్తీ సమయంలోనైనా ఈ అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కొందరు సీనియర్లు సూచిస్తున్నారు.

## రాహుల్.. హైదరాబాద్ ఎప్పుడొస్తరు?

హైదరాబాద్, ఆగస్టు 9: విద్యార్థులు, యువత సమస్య లపై రాహుల్‌గాంధీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే 'చ్ఛాత్రోం కీ గూంజ్' కార్యక్రమా న్ని హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో నిర్వహించాలని, తెలంగాణ యువత, విద్యార్థుల ఆవేదన విని, వారిని ఎదుర్కొవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సవాల్ విసిరారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశమంతటా తిరుగుతూ, ముఖ్యంగా ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో 'చ్ఛాత్రోం కీ గూంజ్' కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యూత్‌కు తానే పెద్దదిక్కులా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ 56 ఏళ్ల యూత్ లీడర్ తెలంగాణకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంలో నలిగిపోతున్న విద్యార్థుల బాధలను ఎప్పుడు ఆలకిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఫీజు చెల్లించలేదని విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను కళాశాలల యాజమాన్యాలు ఇవ్వడం లేదని, దీంతో వేలాది మంది విద్యార్థులు పై చదువులకు వెళ్లలేక, ఉద్యోగాల్లో చేరలేక నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ విషయం రాహుల్‌గాంధీకి తెలియదా? లేక కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో విద్యార్థుల సమస్యలు ఆయనకు పట్టవా? అని ప్రస్తావించారు. 2020 నుంచి దాదాపు రూ.12వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాల్సి ఉందని, దీనిపై హైకోర్టు కూడా ప్రభుత్వాన్ని పలుమార్లు ప్రశ్నించిందని గుర్తు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో అశోక్‌నగర్‌కు వచ్చిన రాహుల్.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీలిచ్చారని, రెండున్నర ఏళ్లు గడిచినా అందులో ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక ఎంతో మంది పేద విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని, రాష్ట్రానికి వచ్చి వారి సమస్యలను స్వయంగా వినాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తార్నాక, లాలపేట, మల్కాజిగిరి తదితర ప్రాంతాల్లో ఆదివారం నిర్వహించిన బోనాల వేడుకల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాలకు వెళ్లి దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

## ప్రధాన న్యాయమూర్తులుగా నలుగురు జడ్జీలు

జడ్జీగా పని చేస్తున్న జస్టిస్ రవీంద్ర వి.ఘూగేను కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ మహేష్ చంద్ర త్రిపాఠిని బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా, పంజాబ్‌హరియాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అశ్వనీకుమార్ మిశ్రాను అదే కోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలని కొలీజియం సూచించింది.

# సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా సైబర్ నేరాలు

(మొదటి పేజీ తరువాయి)

వయోధికులకు సంబంధించి ఏకంగా 403 కేసులు నమోదు కాగా, బాధితులు కోల్పోయిన మొత్తం రూ.102.02 కోట్లు.

### ప్రధాన మోసాలు ఇవే

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో సీనియర్ సిటిజన్లను ప్రధానంగా ట్రేడింగ్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్టులు, ఓటీపీ మోసాలు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల ద్వారా నేరగాళ్లు బురిడీ కొట్టిస్తున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీటిలో అత్యధిక ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నవి ట్రేడింగ్ మోసాలు. గత 19 నెలల్లో నమోదైన 113 ట్రేడింగ్ ఫ్రాడ్ కేసుల్లో వృద్ధులు ఏకంగా రూ.55.88 కోట్లకు పైగా సొమ్మును కోల్పోయారు. విదేశీ మారక ద్రవ్యం, షేర్ మార్కెట్లలో పెట్టుబడులకు అధిక లాభాలు వస్తాయని వాట్సాప్, టెలిగ్రామ్ వేదికలుగా నకిలీ యాప్‌ల ద్వారా ఆశ చూపుతున్నారు. ఆ తర్వాత డిజిటల్ అరెస్ట్ మోసాలు. సీబీఐ, ఈడీ, పోలీసు, నార్కోటిక్స్, కస్టమ్స్ అధికారులమంటూ యూనిఫారాల్లో వీడియో కాల్స్ చేసి భయాందోళనకు గురిచేసిన 69 కేసుల్లో సీనియర్ సిటిజన్లు రూ.31.93 కోట్లకు పైగా పోగొట్టుకున్నారు. ఇక మూడో రకమైన ఓటీపీ మోసాల్లో అత్యధికంగా 115 కేసులు నమోదు కాగా వృద్ధులు రూ.4.94 కోట్లు నష్టపోయారు. వీటితో పాటు ఆకర్షణీయమైన వడ్డీలు ఆశ చూపే ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్లకు సంబంధించి 22 కేసుల్లో రూ.2.79 కోట్ల నష్టం వాటిల్లింది. సీనియర్ సిటిజన్లపై జరిగే మోసాల్లో 'డేటింగ్ ఫ్రాడ్స్, హనీట్రాప్స్' కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. గడిచిన 19 నెలల్లో ఈ తరహా భావోద్వేగ మోసాలకు సంబంధించి 7 కేసుల్లో వృద్ధులు రూ.70.11 లక్షలకు పైగా మోసపోయారు. ముఖ్యంగా వృద్ధులలోని ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని సోషల్ మీడియా లేదా డేటింగ్ యాప్‌లలో నకిలీ ఐడీలతో పరిచయం పెంచుకుని, ఆ తర్వాత అత్యవసర ఖర్చులు లేదా నకిలీ గిఫ్ట్‌ల కస్టమ్స్ డ్యూటీ పేరిట కేటుగాళ్లు రూ.లక్షలు దండుకుంటున్నారు. పరువు పోతుందనే భయంతో బాధితులు పోలీసులకు చెప్పకపోవడం నేరగాళ్లకు కలిసివస్తోంది.

### సైబర్ నేరాల్లో తగ్గుదల:

సైబర్ నేరాల నివారణకు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ విస్తృతంగా చేపడుతున్న ప్రచార కార్యక్రమాలు, హెచ్చరికలు, అవగాహన సదస్సులు సత్ఫలితాలనిస్తున్నాయి. పోలీసుల చొరవతో 2025 ఏడాదితో పోలిస్తే 2026లో సీనియర్ సిటిజన్లపై నమోదవుతున్న కేసులు, ఆర్థిక నష్ట తీవ్రత గణనీయంగా తగ్గుముఖం పట్టింది. 2025లో వయోధికులకు సంబంధించి 285 కేసులు నమోదై రూ.71.81 కోట్ల నష్టం వాటిల్లగా, 2026 మొదటి ఏడు నెలల్లో (జులై 31 వరకు) కేసుల సంఖ్య 118కి, నష్టం రూ.30.20 కోట్లకు తగ్గింది. గత ఏడాది నెలకు సగటున 24 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది పోలీసు నిఘా, అవగాహన వల్ల అది 17 కేసులకు పడిపోయింది. బాధితుల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులు త్వరితగతిన స్పందిస్తూ నిందితుల బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేయడం, సొమ్ము రికవరీకి చర్యలు తీసుకోవడం ద్వారా నష్ట తీవ్రతను అడ్డుకోగలుగుతున్నారు. అయితే, నేరగాళ్లు నిరంతరం కొత్త మోసపూరిత మార్గాలను వెతుకుతున్నందున సీనియర్ సిటిజన్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. అయితే, ఈ సీనియర్ సిటిజన్స్ సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తులో కొన్ని ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా వృద్ధుల విషయంలో కుటుంబ సభ్యులు, పిల్లల పర్యవేక్షణ కొరవడుతోందని తేలింది. బిజీ లైఫ్ నెపంతో తల్లిదండ్రులు ఫోన్లలో ఏం చేస్తున్నారు? ఎలాంటి బ్యాంకు లావాదేవీలు నిర్వహిస్తున్నారు? వారు ఎందుకు ముభావంగా లేదా భయాందోళనతో ఉంటున్నారు? అనే విషయాలను పిల్లలు కనీసం అడగడం లేదని వెల్లడైంది. తీరా రూ.లక్షల్లో కష్టార్జితం తుడిచిపెట్టుకుపోయాక 'మా తల్లిదండ్రులు మోసపోయారు' అంటూ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు వస్తున్నారని అధికారులు చెబుతున్నారు. మరోవైపు, సైబర్ మోసాలను ప్రారంభంలోనే అడ్డుకోవడంలో బ్యాంకర్ల సమయస్ఫూర్తి, అప్రమత్తత ఎంతో సానుకూల ఫలితాలనిస్తున్నాయి. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో వృద్ధులు అకస్మాత్తుగా తమ ఫిక్స్ డిపాజిట్లను రద్దు చేసుకుంటున్నా, లేదా అనూహ్యంగా అపరిచిత ఖాతాలకు ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ ద్వారా పెద్ద మొత్తాలను బదిలీ చేస్తున్నా బ్యాంక్ సిబ్బంది తక్షణమే స్పందించి, బాధితులతో మాట్లాడి అనేక మోసాలను అడ్డుకున్న ఘటనలు ఉన్నాయి. వృద్ధులు సైబర్ బెదిరింపుల వల్ల భయపడుతున్నారని గుర్తించి లావాదేవీలను నిలిపివేయడం, కుటుంబ సభ్యులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వడం ద్వారా బ్యాంకర్లు వారి జీవితకాల సంపాదనను సకాలంలో కాపాడగలుగుతున్నారు. సీనియర్ సిటిజన్ల భయాందోళనలను, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు వారి జీవితకాల పొదుపును కొల్లగొడుతున్నారని, ఇలాంటి మోసాల పట్ల వృద్ధులంతా నిరంతరం చైతన్యవంతంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ పిలుపునిచ్చారు. దేశ చట్టాల్లో డిజిటల్ అరెస్ట్ అనే విధానమే లేదని, ఏ ప్రభుత్వ లేదా తనిఖీ సంస్థ కూడా ఫోన్ లేదా వీడియో కాల్స్ చేసి బెదిరించి డబ్బులు అడగదని ఆయన స్పష్టం చేశారు. వాట్సాప్, టెలిగ్రామ్‌లలో వచ్చే ఆకర్షణీయమైన పార్ట్ టైమ్ ఉద్యోగాలు, అధిక లాభాలు ఆశ చూపే ఆన్‌లైన్ ట్రేడింగ్ ఆఫర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని సూచించారు. ఏ ప్లాట్‌ఫామ్‌లోనైనా పెట్టుబడి పెట్టే ముందు అది 'సెబీ' వద్ద నమోదైందో లేదో సరిచూసుకోవాలని, లాభాల విత్‌డ్రా పేరిట అదనపు పన్నులు, రుసుములు చెల్లించకూడదని స్పష్టం చేశారు. అలాగే బ్యాంక్ వివరాలు, ఓటీపీలు, ఆధార్, పాన్ నంబర్లను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. "సంతోషకరమైన విషయమేమిటంటే, ప్రస్తుతం చాలామంది వృద్ధుల్లో సైబర్ నేరాలపై స్వీయ అవగాహన పెరుగుతోంది. మోసాల బారిన పడకుండా ఉండేందుకు తమ బ్యాంకు లావాదేవీలపై పరిమితులు విధించాలని వారు స్వయంగా బ్యాంకర్లను కోరుతున్నారు. ఇటీవల రాష్ట్ర రిటైర్డ్ డీజీపీ కూడా తన చెక్కులపై రూ.5,000 కంటే ఎక్కువ నగదు విత్‌డ్రా కాకుండా పరిమితి విధించాలని బ్యాంకర్లకు సూచించారు. ఇది అభినందనీయం. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై ఇదే రీతిలో ముందస్తు అప్రమత్తతతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. సీనియర్ సిటిజన్లు తమ ఖాతాల నుంచి హఠాత్తుగా పెద్ద మొత్తంలో నగదు విత్‌డ్రా చేస్తుంటే బ్యాంకు ఉద్యోగులు వెంటనే అప్రమత్తమవ్వాలి. అంత పెద్ద మొత్తంలో లావాదేవీలు ఎందుకు చేయాల్సి వస్తుందో ఆరా తీయడంతో పాటు, వారి పిల్లలకు లేదా కుటుంబ సభ్యులకు తక్షణమే సమాచారం అందించాలి.

అది సైబర్ నేరగాళ్ల పన్నాగమని అనుమానం వస్తే ఆ లావాదేవీని వెంటనే నిలిపివేయాలి. బ్యాంకు సిబ్బంది చూపే ఈ కొద్దిపాటి సమయస్ఫూర్తి, ముందస్తు జాగ్రత్తలు వయోధికులను సైబర్ ముఠాల బారిన పడకుండా కాపాడతాయి." అని ఆయన అన్నారు. ఎవరైనా బెదిరించినా లేదా అనుమానాస్పద కాల్స్ వచ్చినా భయపడకుండా వెంటనే 1930 జాతీయ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా ఞఞఞ.ఛిడఛ్ఛిట– ఛిటజీఝ్ఛ.జౌఠి.జీ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మోసం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేస్తే సదరు నగదును ఫ్రీజ్ చేసి రికవరీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. బ్యాంకర్లు కూడా తమ శాఖల్లో వృద్ధులు చేసే పెద్ద మొత్తాల లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సిటీ పోలీస్ ఎల్లవేళలా సీనియర్ సిటిజన్ల భద్రతకు కట్టుబడి ఉందని సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం

- క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాటానికి సిద్ధంకండి
- పార్టీ శ్రేణులకు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ పిలుపు
- గాంధీభవన్‌లో ఘనంగా క్విట్ ఇండియా దినోత్సవం.. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్ హాజరు

హైదరాబాద్, ఆగస్టు 9 : భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ శ్రేణులు కంకణబద్ధులు కావాలని, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధం కావాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. టీపీసీసీ సేవాదళ్ చైర్మన్ మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీభవన్‌లో క్విట్ ఇండియా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్‌కు మార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పీసీసీ చీఫ్‌తో పాటు మంత్రు లు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, ఎంపీ అనిల్ యాదవ్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తదితరులు స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 1942 ఆగస్టు 8న మహాత్మాగాంధీ ఇచ్చి న డూ ఆర్ డై పిలుపు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చారిత్రాత్మక మలుపుగా నిలిచిందన్నారు. అప్పుడు దేశ స్వాతం త్ర్యం కోసం పోరాటం చేస్తే.. గాంధీ ఇచ్చి న క్విట్ ఇండియా స్ఫూర్తితో ఇప్పుడు రాజ్యాంగాన్ని కాపాడేందుకు, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు, ప్రజల హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ శ్రేణులు ముందుకు సాగాలన్నారు. ఇదే స్వాతంత్ర్య సమరయోధులకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. జెన్ జీ ఉద్యమ వీరులు క్విట్ ఇండియా ఉద్యమం గురించి తెలుసుకోవాలన్నారు. గాంధీ, నెహ్రూను మరిపించే ప్రయత్నం జరుగుతుందని, సర్దార్ పటేల్‌ను బీజేపీ సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తోందని మహేష్‌కుమార్‌గౌడ్ మండిపడ్డారు. రాష్ట్రంలో దేశం ఆశ్చర్యం పోయేలా అభివృద్ధి, సంక్షేమం జరుగుతోందని, బీఆర్ఎస్ పదేళ్లలో ఉద్ధరించింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. సర్ ప్రక్రియలో ఓట్లు తొలగించే కార్యక్రమం జరుగుతుందని, అడ్డుకొని అర్హత కలిగిన ఓటును కాపాడుతున్నామని చెప్పారు.

### గాంధేయ మార్గంలో పాలన: శ్రీధర్‌బాబు

ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు, గాంధీయవాదులు చూపిన మార్గంలో కాంగ్రెస్ నాయకులు నడుస్తున్నారని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో శాంతియుతమైన పాలన అందిస్తున్నామని తెలిపారు. ప్రజావ్యతిరేక, మతతత్వ విధానాలు అవలంభిస్తున్న బీజేపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నిరంతర పోరాటం సాగిస్తున్నారని పేర్కొన్నారు. శాంతిమార్గంలో ఏదైనా సాధించ వచ్చని మరోసారి జెన్ జీ ఉద్యమం ద్వారా నిరూపితమైందని మంత్రి పేర్కొన్నారు. గాంధీ కళలు సాకారం కావాలంటే విద్యార్థులు తమ పోరాటాలను పటిష్టం చేయాలని సూచించారు. డూఆర్‌డై అనే నినాదంతో బ్రిటిష్ వారిపై గొప్ప ఉద్యమాన్ని ప్రారంభించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని పేర్కొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ పోరాటంపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన గాంధీ ట్రస్ట్ నిర్వాహకులను మంత్రి అభినందించారు. అంతకుముందు గాంధీ పుస్తక ప్రదర్శన, గాంధీ విగ్రహాలను నాయకులు తిలకించారు.

# 'పెద్ది' కుటుంబానికి కేసీఆర్ పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)



చేరుకున్నారు. పెద్ది అమర్ రహే..అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తుండగా సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి కేసీఆర్ సహా ముఖ్య నాయకులు నివాళులర్పించారు. 40 నిమిషాల పాటు అక్కడే గడిపిన కేసీఆర్.. సుదర్శన్‌రెడ్డి తల్లి అమృతమ్మ, భార్య స్వప్న, కుమారుడు నిదర్శన్‌రెడ్డి, కుమార్తె ధర్మిష్ఠ సహా కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఇప్పటికే ప్రకటించిన రూ.2.25 కోట్ల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులపై అక్కడే సంతకాలు చేశారు. సుదర్శన్‌రెడ్డి పిల్లలిద్దరికీ చెరో రూ.కోటి, తల్లికి రూ.25 లక్షల చెక్కు అందజేశారు. ఇంట్లో గోడలపై తెలంగాణ ఉద్యమ ఘట్టాలకు సంబంధించిన చిత్రాలను వీక్షించారు. పెద్ది భౌతికంగా మాత్రమే మన మధ్య లేడని.. ఎట్టి పరిస్థితుల్లో ఆందోళన చెందవద్దని చెప్పారు. పిల్లలను దగ్గరకు తీసుకుని మాట్లాడే సమయంలో కేసీఆర్ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. మిగతా నాయకులు కూడా భావోద్వేగానికి గురవడంతో వెంటనే తేరుకున్న కేసీఆర్ పిల్లలకు తండ్రిలేని లోటు రాకుండా చూసుకోవాలని సుదర్శన్‌రెడ్డి సోదరులతో చెప్పారు.

### అధినేత వెంట ర్యాలీగా..

ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి పార్టీ ముఖ్య నాయకులతో కలిసి వాహనశ్రేణిలో బయలుదేరిన కేసీఆర్‌కు దారిపొడవునా కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. వాహనాల్లో అధినేతను అనుసరించి నల్లబెల్లి వరకు ర్యాలీగా వచ్చారు. రాజ్యసభలో భారాస పక్ష నేత వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, శంభీపూర్ రాజు, యాదవరెడ్డి, శేరి సుభాశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, అనిల్‌జాదవ్, కౌశిక్‌రెడ్డి, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్‌కుమార్, జోగినపల్లి సంతోష్‌కుమార్, మాలోత్ కవిత తదితర నాయకులు పాల్గొన్నారు.

### భారీగా తరలొచ్చిన పార్టీ శ్రేణులు

నల్లబెల్లికి కేసీఆర్ వస్తున్నారనే సమాచారంతో గులాబీ శ్రేణులు భారీ సంఖ్యలో పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇంటి వద్దకు చేరుకున్నారు. వీరిని నియంత్రించడం పోలీసులు, పార్టీ వాలంటీర్ల తరం కాలేదు. కేసీఆర్ వాహనం జనంలో చిక్కుకుపోయింది. నేరుగా ఇంటి గుమ్మం వరకు వాహనాన్ని తీసుకెళ్లగా అక్కడ ఆయన దిగి నేరుగా ఇంట్లోకి వెళ్లిపోయారు. పరామర్శ అనంతరం భవనం పైనుంచి కార్యకర్తలకు అభివాదం చేశారు. కేసీఆర్ వెంట వాహనాల్లో వచ్చిన నాయకులు జనాన్ని దాటుకొని సుదర్శన్‌రెడ్డి ఇంట్లోకి వెళ్లలేక బయటనే ఉండిపోయారు. కార్యకర్తలు, అభిమానులు ఇంట్లోకి చొచ్చుకొని వచ్చేందుకు ప్రయత్నించే క్రమంలో తోపులాట జరిగింది. తక్కువ సంఖ్యలో పోలీసులు విధుల్లో ఉండటం వల్ల రద్దీ నియంత్రణ కష్టమైందని పార్టీ కార్యకర్తలు పేర్కొన్నారు.



# కొత్తయాస్వాడలో బోనాల జాతర

**కరీంనగర్ ఆగస్టు 09 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

పోచమ్మ దేవాలయం లో బోనాల జాతర జరిగింది ఆలయ కమిటీ అధ్యక్షులు ర్యాకం సుధాకర్ పటేల్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వేలాదిగా తరలి వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్థానిక డివిజన్ కార్పొరేటర్ వరాల నర్సింగం బీజేపీ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయిని మల్లేశం, కాంగ్రెస్ నాయకులు బోనాల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు గుమ్మడి రాజయ్య, న్యాలకొండ రవీందర్ రెడ్డి,రేగుల సంజీవ్ కుమార్ ముదిరాజ్, తోట శ్రీనివాస్, తోట రాజు, బూరుగుపల్లి కిరణ్ కుమార్, కొమ్ము రమేష్, చంద్రగిరి వెంకటేశ్వర్లు,కటుకం జగదీశ్వర్, నీలం సంపత్ రాజ్ గార్లు హాజరయ్యారు, ఈ సందర్భంగా బోనాల పండుగను విజయవంతం చేసిన కాలనీ వాసులకు ఆలయ కమిటీ అధ్యక్షుడు సుధాకర్ పటేల్ శుభాకాంక్షలు తెలిపారు.

# పార్టీల్లో జెన్-జీ గుబులు! ఏడు రాష్ట్రాల్లో యువ ఓటర్లు 22%

- 2027 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభావం చూపుతారని విశ్లేషకుల అంచనా
- కుల, మత సమీకరణాలు తారుమారయ్యే అవకాశం
- వ్యూహాలను మార్చుకుంటున్న అన్ని రాజకీయ పార్టీలు

వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్, గుజరాత్, పంజాబ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, మణిపూర్, గోవాలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు అత్యంత కీలకపాత్ర పోషించగల ఒక ప్రత్యేక ఓటర్ల సమూహంపై తమ దృష్టిని సారిస్తున్నాయి. అదే జెన్ జీ. రెండు కీలక పరిణామాలు ఈ మార్పునకు కారణమయ్యాయి. మొదటిది, జూలైలో ఢిల్లీలో జెన్ జీ నేతృత్వంలో జరిగిన ఉద్యమం యువ ఓటర్ల చుట్టూ ఉన్న రాజకీయ చర్చను మార్చివేసింది. రెండోది, బీహార్‌లోని బాంకీపూర్, మధ్యప్రదేశ్‌లోని దతియా ఉపఎన్నికల ఊహించని ఫలితాలు, యువ ఓటర్ల ప్రభావాన్ని తిరిగి సమీక్షించుకునేలా రాజకీయ పార్టీలను ప్రేరేపించాయి. మహిళలు, వెనుకబడిన వర్గాలు, రైతులు, దళితులు ఎలాగైతే ప్రత్యేక ఓటు బ్యాంకులుగా ఆవిర్భవించారో అలాగే జెన్ జీ కూడా ఒక కొత్త రాజకీయ వర్గంగా మారవచ్చని రాజకీయ విశ్లేషకులు ఇప్పుడు భావిస్తున్నారు. ఎన్నికలు జరుగనున్న ఏడు రాష్ట్రాల్లో 18 నుంచి 29 ఏండ్ల వయస్సున్న జెన్ జీ ఓటర్లు దాదాపు 22% వరకు ఉంటారని అంచనా. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఏడు రాష్ట్రాల్లో మొత్తం 940 సీట్లు ఉండగా అందులో 257 సీట్లు 5% లేదా అంతకంటే తక్కువ మార్జిన్‌తో పార్టీలు గెలుపొందాయి. దీని అర్థం, ఈ 22% జెన్ జీ ఓటర్లలో కేవలం 5% మంది ఏకమై ఒకే పార్టీకి అనుకూలంగా ఓటు వేస్తే, అనేక నియోజకవర్గాల్లో ఎన్నికల సమీకరణాలను మార్చేంతటి గణనీయమైన ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లోని అత్యధిక స్థానాల్లో గెలుపు మార్జిన్ చాలా స్వల్పంగా ఉన్నది. ఆ రాష్ట్రంలోని 403 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 131 స్థానాల్లో విజయం 5% కంటే తక్కువ మార్జిన్‌తో తేలింది. గుజరాత్‌లో 182 సీట్లకు 27, పంజాబ్‌లో 117 సీట్లకు 24, ఉత్తరాఖండ్‌లో 70 సీట్లకు 15, హిమాచల్‌ప్రదేశ్‌లో 68 సీట్లకు 14 స్థానాల్లో ఇదే తరహా స్వల్ప మార్జిన్ నమోదైంది. స్వల్ప ఓట్ల మార్పుతో ఫలితాలు మారే అవకాశం ఉన్న స్థానాలు అధికంగా ఉండటంతో రాజకీయ పార్టీలు జెన్ జీ చుట్టూ తమ వ్యూహాలను రచించడం ప్రారంభించాయి. కుల, మత సమీకరణాలను యువతరం తలకిందులు చేయగలదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటివరకు యువతకు సంబంధించిన అంశాలు ఎక్కువగా పార్టీల మ్యానిఫెస్టోలకే పరిమితమయ్యాయి. ఇకముందు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి నేరుగా ప్రచార ప్రసంగాలు, రాజకీయ సందేశాల్లో భాగమవుతాయి.

# ప్రపంచ ఆదివాసుల దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీ పెండెం లక్ష్మీ రామానంద్

**నర్సంపేట టౌన్ ఆగస్టు 9 ప్రజా తీర్పు**


అడవి, ప్రకృతి, మట్టి పరిమళాలను కాపాడుతున్న ఆదివాసీలకు ప్రపంచ ఆదివాసుల దినోత్సవ శుభాకాంక్షలు ప్రపంచ ఆదివాసుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ర్యాలీలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీ పెండెం లక్ష్మీ రామానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అడవితో అనుబంధం, ప్రకృతితో అవినాభావ సంబంధం, మట్టి పరిమళాలను కాపాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఆదివాసీలు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని అన్నారు. ప్రకృతిని తల్లిగా భావించి, అడవులు, కొండలు, నదులు, వనరులను సంరక్షిస్తూ తరతరాలుగా పర్యావరణ పరిరక్షణలో ఆదివాసీలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం మన దేశానికి అమూల్యమైన వారసత్వమని, వారి హక్కులు, అభివృద్ధి మరియు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ప్రకృతిని కాపాడే నిజమైన రక్షకులైన ఆదివాసీ సోదర సోదరీమణులందరికీ ప్రపంచ ఆదివాసుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి అభ్యున్నతికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీ పెండెం లక్ష్మీ రామానంద్



తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు పెండెం రామానంద్ నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ,నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కాటా ప్రభాకర్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములకల మనీష్, కాంగ్రెస్ యువ నాయకులు మెరుగు కిరణ్, గోక వేద ప్రకాష్, షాలుమ్, కాటా అఖిల్, చీకటి శివమణి, ఆదివాసీలు తదితరులు పాల్గొన్నారు





# హన్మకొండ బస్టాండ్‌లో మురుగు నీరు నిల్వ.. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

**హన్మకొండ ఆగస్టు 9 (ప్రజా తీర్పు ప్రతినిధి )**

కురుస్తున్న వర్షాలతో హన్మకొండ బస్టాండ్ ప్రాంగణంలో వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్‌లోని పలు ప్రాంతాల్లో నీరు నిలిచి ఉండటంతో మురుగు నిరుగా మారి బస్సులు ఎక్కేందుకు, దిగేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా బస్టాండ్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలతో పాటు ప్రయాణికులు వేచి ఉండే ప్రాంతాల్లో నీరు నిలవడంతో పరిస్థితి అధ్వానంగా మారింది. వర్షం కురిసిన ప్రతిసారీ ఇదే సమస్య పునరావృతమవుతున్నా సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బురదలో నడవాల్సి రావడంతో వృద్ధులు, చిన్నారులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. నిలిచిన నీటి కారణంగా దోమలు, దుర్వాసనతోపాటు పారిశుధ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్‌లో నిలిచిన నీటిని తొలగించడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, భవిష్యత్తులో వర్షపు నీరు నిలవకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.




# కమ్యూనిస్టుపార్టీ ప్రజాపోరు యాత్ర

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 9**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని సోమగూడెం భారత్ కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా పోరు యాత్ర నాలుగవ రోజు ఈ ప్రాంతానికి రావడం జరిగినది ఈనాటి ముఖ్య అతిథులు మంచిర్యాల సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకట స్వామి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ బొల్లం పూర్ణిమ,బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ దాగం మల్లేష్,గార్లు హాజరైన ఈ సమావేశం 6 నుండి 14వ తేదీ వరకు జరుగుతున్న ప్రజాపోరు యాత్ర అన్ని మండలాల తిరుక్కుంటూ బెల్లంపల్లి మండలం సోమగూడెం భారత్ కాలనీకి వచ్చి అటు నుండి కాసిపేట మండలంకు బయలు దేరినది ప్రజలను చైతన్య పరచడానికి ఈ యాత్ర దోహదపడుతుందని ముఖ్య అతిథులందరూ తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం,రత్నం రాజం, నాయకులు మీనుగు లక్ష్మీనారాయణ,జాడిపోషం సుధాకర్,శ్రీశైలం, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు

# బోనం ఎత్తిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

- మాణిక్యారం గ్రామం ఆషాడ మాస బోనాల వేడుకకు ఎమ్మెల్యే హాజరు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 09**



ఇల్లందు :బోనం ఎత్తి గ్రామ ప్రజానికంతో కలిసి మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే ఇల్లందు మండలం మాణిక్యారం గ్రామంలో అషాడమాసం సంధర్భంగా నిర్వహించిన బోనాల వేడుకలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గోన్నారు. ముందుగా గ్రామ ప్రజానికం ఎమ్మెల్యేను శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారుఅనంతరం గ్రామ ఆడబిడ్డలతో కలిసి బోనం ఎత్తి గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ఇల్లందు మండలం కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మండల రాంమహేష్ ఇల్లందు పట్టణ అధ్యక్షులు బోళ్ళ సూర్యం,స్థానిక నేతలు ఉపేందర్, చెన్నూరి శ్రీను, క్రిష్ణ, పడిగ సంపత్, వెంకటపతి, నాయకులు కాకటి భార్గవ్, మడుగుసాంబమూర్తి, సొసైటి డైరెక్టర్ కునుసోత్ రాము, చిల్లా శ్రీను,తదితరులు పాల్గోన్నారు

# గిరిజనుల విద్య, హక్కులు, సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- గిరిజన సంక్షేమానికి రూ.18 వేల కోట్లకు పైగా నిధులు

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 9**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మంత్రి అడ్లూరి ఆదివాసీ సమాజం చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారి హక్కులను కాపాడటంతో పాటు ఆత్మగౌరవం, విద్య, ఉపాధి, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి అడ్లూరి తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బంజారాహిల్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఇందులో విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు అందించే డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడంతో పాటు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు త్వరలో మరింత మెరుగైన నాణ్యత కలిగిన కాస్ట్యూమ్స్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గిరిజన విద్యార్థులు పాఠశాల విద్యతోనే పరిమితం కాకుండా ఉన్నత విద్య, ఉన్నత చదువుల వరకు అత్యుత్తమంగా రాణించేలా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్ర గిరిజన విద్యార్థులకు సంబంధించిన పోస్ట్–మెట్రిక్ స్కాలర్‌షిప్ బకాయిల విడుదలకు చర్యలు తీసుకుంటామని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి ఇటీవల హామీ ఇచ్చారని తెలిపారు.



### గిరిజన హక్కులు, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యం

గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ బీఎం సంతోష్ మాట్లాడుతూ, గిరిజనుల అటవీ హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, గిరిజన సంస్కృతి--సంప్రదాయాల పరిరక్షణ, మహిళల గౌరవం, సాధికారత, ఆరోగ్యం, అభివృద్ధి వంటి అంశాలకు శాఖ ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందన్నారు. గిరిజనుల సాంప్రదాయ జ్ఞానం, జీవన విధానం, కళలు, భాషలు, ఆచారాలను భావితరాలకు అందించేందుకు టి ఆర్ ఐ ఆధ్వర్యంలో సంస్కృతి పరిరక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

### రిజర్వేషన్లతో గిరిజనుల అభివృద్ధి

మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ, సమతల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి జిల్లాలో గిరిజన జనాభా ప్రాతిపదికన కనీసం ఒక శాసనసభ స్థానాన్ని కల్పించే దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2014కు పూర్వం ఉన్న గిరిజన ఏజెన్సీ ప్రాంతాల వ్యవస్థను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాములు నాయక్ మాట్లాడుతూ, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ హయాంలో లంబాడీలకు కల్పించిన రిజర్వేషన్ల వల్ల ఆ సమాజం విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు తదితర రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. సామేల్ మాట్లాడుతూ, గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల హక్కులు, ప్రయోజనాలను కాపాడేందుకు గిరిజనేతరుల అక్రమ ప్రవేశం, భూముల ఆక్రమణ వంటి అంశాలపై కఠినమైన నియంత్రణ అవసరమన్నారు.

### సంప్రదాయ మూలాలను కాపాడుకోవాలి

టి ఆర్ ఐ సి ఓ ఆర్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ, గిరిజన సమాజం వేల సంవత్సరాలుగా కాపాడుకుంటూ వస్తున్న సంప్రదాయాలు, ఆచారాలు, కళలు, భాషలు, జీవన విధానాల మూలాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎం ఎల్ సి శంకర్ నాయక్ మాట్లాడుతూ, గిరిజన సమాజంలో విద్య ద్వారానే శాశ్వతమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి గిరిజన కుటుంబం తమ పిల్లలను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. శ్రీమతి సీతాలక్ష్మి మాట్లాడుతూ, ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాలను కేవలం నగరాలకే పరిమితం చేయకుండా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ఇతర పాఠశాలల్లో కూడా ఘనంగా నిర్వహించాలని సూచించారు. తద్వారా విద్యార్థులకు గిరిజన చరిత్ర, సంస్కృతి, వారసత్వంపై అవగాహన కల్పించవచ్చన్నారు. గిరిజన విద్యార్థులు స్పేస్ టెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో కూడా ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు.

### ఏజెన్సీ ప్రాంతాల్లో నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి

మాజీ కేంద్ర మంత్రి, ఎంపీ శ్రీ బలరాం నాయక్ మాట్లాడుతూ, ఆదివాసీ దినోత్సవాన్ని ఒక కొత్త సంకల్పానికి ప్రారంభదినంగా భావించాలని అన్నారు. ఈ రోజునే వచ్చే ఏడాదికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, దానిని విజయవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు మరిన్ని జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. గిరిజన ప్రాంతాల్లో అర్హులైన కుటుంబాలకు మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

### తొమ్మిది మంది ప్రముఖులకు సన్మానం

ఆదివాసీ సమాజం, గిరిజన సంక్షేమం, విద్య, సంస్కృతి, హక్కుల పరిరక్షణ తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన తొమ్మిది మంది ప్రముఖులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, కళాకారులు, ఉద్యోగులు, వివిధ గిరిజన సమాజాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తితో దుర్గం నగేష్ జన్మదిన వేడుకలు

- పండ్లతో ఫ్రూట్ కటింగ్.. మొక్కల పంపిణీ
- నిరుపేద యువతి వివాహానికి రూ.5 వేల సాయం
- సమాజం నాకు ఏమిచ్చిందని కాదు.. నేను సమాజానికి ఏమిచ్చానన్నదే ముఖ్యం: డా. దుర్గం నగేష్




**ఎన్టిపిసి, ఆగస్టు 9 (ప్రజాతీర్పు)**

సేవా కార్యక్రమాలకు అంకితమై సామాజిక పరివర్తన కోసం కృషి చేస్తున్న సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ డా. మార్షల్ దుర్గం నగేష్ జన్మదిన వేడుకలు రామగుండంలోని సమతా గ్రంథాలయంలో ఘనంగా జరిగాయి. వివిధ కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, సమతా సైనిక్ దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులు పాల్గొని నగేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. బెక్కం నిఖిల్‌సాయి దంపతులు నగేష్‌తో కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమతా సైనిక్ దళ్ రామగుండం ఇన్‌చార్జి గన్నా మహేష్ ఆధ్వర్యంలో నగేష్‌ను శాలువాతో సత్కరించారు. భుస్సాక రామచందర్, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న తదితరులు పాల్గొని ఆయన సేవలను అభినందించారు.

### పండ్లతో ఫ్రూట్ కటింగ్

శ్రీ సీతారామ సేవా సమితి, రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక మహిళా నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నగేష్‌ను శాలువాతో సత్కరించి పూలమొక్కను అందజేశారు. కేక్‌కు బదులుగా పండ్లతో ఫ్రూట్ కటింగ్ నిర్వహించడం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ.. సహజసిద్ధమైన జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించేలా వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజా సేవలో నగేష్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

### పుట్టినరోజు కానుకగా సాయం

తన జన్మదిన సందర్భంగా రామగుండానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి రూ.5 వేల ఆర్థిక సాయం చేయనున్నట్లు డా. దుర్గం నగేష్ ప్రకటించారు. పుట్టినరోజు వేడుకలను వ్యక్తిగత ఆనందానికే పరిమితం చేయకుండా ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సాయం చేస్తున్నట్లు తెలిపారు. 'సమాజం నాకు ఏమిచ్చింది?' అని కాకుండా 'నేను సమాజానికి ఏమిచ్చాను?' అని ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలని పిలుపునిచ్చారు. సంపన్నులు, ఉన్నత వర్గాల వారు పేదలకు అండగా నిలిచి సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.

### ఆపదలో ఆదుకున్నవారికి కృతజ్ఞతలు

రెండేళ్ల క్రితం రైలు ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు తనను ఆదుకున్న ప్రతి ఒక్కరికీ నగేష్ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా జమ్మికుంటకు చెందిన బండారి శివశంకర్ అర్ధరాత్రి తక్షణమే స్పందించి ఆస్పత్రికి తరలించారని గుర్తుచేశారు. తన సతీమణి, తల్లిదండ్రులు, సోదరీసోదరులు, మిత్రులు, ఆత్మీయులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు అందించిన సహాయాన్ని ఎప్పటికీ మరువలేనన్నారు.

### మహనీయుల ఆశయాలే మార్గం

మానవ జన్మ గొప్ప వరమని, మనిషి చేసే మంచి పనులే చరిత్రలో మిగులుతాయని నగేష్ అన్నారు. సాటి మనిషికి ఆపదలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. ఎన్ని ఆస్తులు కూడబెట్టినా, ఎంత సంపద సంపాదించినా చివరికి ఏదీ వెంట తీసుకెళ్లలేమని, సమానత్వం, మానవీయ విలువలు, పరస్పర సహకారంతో జీవించాల్సిన అవసరం ఉందన్నారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్, భగవాన్ బుద్ధుడు, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే తదితర మహనీయుల ఆశయాల స్ఫూర్తితో సమతా సైనిక్ దళ్, సమతా ఫౌండేషన్ పనిచేస్తున్నాయని తెలిపారు. సామాజిక పరివర్తన కోసం సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని చెప్పారు.

### జ్ఞానమే మార్పుకు మూలం

జ్ఞానమే అన్నింటికీ మూలమనే ఉద్దేశంతో సమతా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినట్లు నగేష్ తెలిపారు. ఎన్టీపీసీ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, జంగాలపల్లి, శాలపల్లి తదితర ప్రాంతాల విద్యార్థులు, యువత, ప్రజలు గ్రంథాలయాన్ని వినియోగించుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. గ్రంథాలయాన్ని జ్ఞానాన్ని పంచుకునే వేదికగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

### శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ధన్యవాదాలు


తన జన్మదినం సందర్భంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా, ఫోన్, వాట్సప్, సోషల్ మీడియా ద్వారా నిండు మనసుతో శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ నగేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని మరింత బాధ్యతగా భావిస్తున్నానన్నారు. అంబేద్కర్ ఆశయాలు, సమానత్వం, సామాజిక న్యాయం, మానవతా విలువలను తన శక్తివంచన మేరకు ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమాల్లో సమతా గ్రంథాలయం చైర్మన్, నిర్వాహకురాలు దుర్గం ప్రమీల టీచర్, శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు కంది సుజాత, రమ, సమతా సైనిక దళ్ సమతా ఫౌండేషన్ సభ్యులు దుర్గం వెంకట నర్సయ్య, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతికుమార్, రామటేంకి విశ్వనాథ్ ప్రతాప్, గన్నా మహేష్, బెక్కం నిఖిల్‌సాయి, హరక్షిత్ తదితరులు, స్థానిక ప్రముఖులు, కుటుంబ సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్పర్సన్ దావ త్వాతి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 9**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు, గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బోనాల పండుగ సందర్భంగా బెల్లంపల్లి పట్టణం రడగంబాల బస్తీలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి. దామెర విజయ-శ్రీనివాస్ గార్ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆషాడ మాసం బోనాల కార్యక్రమంలో పాల్గొన్న బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి.దావ స్వాతి-రమేష్ బాబు, మరియు తోటి కౌన్సిల్ సభ్యులు స్థానిక మహిళలతో కలిసి స్వయంగా బోనం ఎత్తుకొని ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గంలోని రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు..రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకాంక్షించారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బస్తీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు...



## బోనాల పండుగ సందర్భంగా ఆలయాలను సందర్శించిన పుప్పాల భాస్కర్

- డివిజన్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ వేడుకలు

**సూరారం ఆగష్టు 9 (ప్రజా తీర్పు)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ, నల్లపోచమ్మ ఆలయాల కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సిఎంసీ డివిజన్ బి ర్ స్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాలను సందర్శించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో సూరారం డివిజన్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పుప్పాల భాస్కర్ గారికి ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బి ర్ స్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొమరం భీమ్ బీర్ షా ముండా పోరాట స్ఫూర్తితో ఆదివాసుల హక్కులను కాపాడుకుందాం.

**(పగడాల రామారావు) ప్రజా తీర్పు**
**గార్లమండల ప్రతినిధి ఆగస్టు) 9**




ఆదివాసి హక్కులకై కొమరం భీమ్ బీరుసు ముండ పోరాట ఆదర్శంతో ఉద్యమించాలని ఆలిండియా ట్రైబల్ ఫోరం ఏఐటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు జీ సక్రు, సత్యనారాయణ లు అన్నారు. ఈరోజు ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిధిఎమ్మార్వో కార్యాలయం ముందు ఆదివారం కొమరం భీమ్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం తెలంగాణ రాష్ట్ర నాయకులు జీ సక్రు, అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ. వారు మాట్లాడుతూ ఆదివాసి హక్కులకై కొమరం భీమ్ బిరుసుముండా పోరాట ఆదర్శంతో ఉద్యమించాలని యువతకు పిలుపునిచ్చారు నాడు జల్ జంగల్ జమీన్ హమారా నినాదంతో పోరాటాలు కొనసాగించి హక్కులను సాధించుకోవడం జరిగిందని వారన్నారు. 1/70 చట్టం పిసా చట్టం 2006 అటవీ హక్కుల చట్టం లాంటి వాటిని సాధించుకోగా నేడు మోడీ ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కి అటవీ హక్కుల సంరక్షణ నియమాలు 2022 పేరుతో చట్టాన్ని తీసుకొచ్చి అడవి అటవీ సంపదపై ఆదివాసులకు ఎలాంటి హక్కులు లేకుండా కార్పొరేట్ శక్తులకు అడవిని అడవిలో ఉన్న సంపదలను దోచుపెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులు ఖనిజ సంపదను దోచుకోవడానికి పర్మిషన్లు ఇస్తూ అడవిని ధ్వంసం చేస్తున్నారని ప్రశ్నిస్తే నక్సలైట్లుగా ఎదురు తిరుగుతే ఎన్కౌంటర్లు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాటి పోరాట స్ఫూర్తితో ఆదివాసుల హక్కులను కాపాడుకుందాం. అడవిని దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులను తరిమికొడదాం అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు ఎస్ మనోహర్, ఎమ్మానియా, జి మాధవరావు, తాళ్లూరి లక్ష్మీనరసయ్య, పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు జడ ఐలమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మాదిగల స్మశాన వాటికల అభివృద్ధి ఎప్పుడో?

- నిధులు కేటాయించినా పనులు ప్రారంభించలేదు
- అవకతవకలపై సమగ్ర పరిశీలన చేయాలి: ఏఐఎఫ్‌బీ

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 9 (ప్రజా తీర్పు):**

మాదిగల స్మశాన వాటికల అభివృద్ధిపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏఐఎఫ్‌బీ పెద్దపల్లి పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్ ఆరోపించారు. స్మశాన వాటికల అభివృద్ధికి నిధులు కేటాయించినప్పటికీ, వాటిని సక్రమంగా వినియోగించడంలో నిర్లక్ష్యం జరుగుతోందని, నిధుల దుర్వినియోగంపై అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమంలో మాదిగల హిందూ స్మశాన వాటికల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు శ్రావణ్‌కుమార్ తెలిపారు. స్మశాన వాటికల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని కోరినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### తక్షణమే పనులు చేపట్టాలి

మాదిగల స్మశాన వాటికలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. కేటాయించిన నిధుల వినియోగంపై సమగ్రంగా పరిశీలన జరిపి, అవకతవకలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా జాప్యం చేయడం సరికాదని, స్మశాన వాటికల అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టి మాదిగలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కుక్క శ్రావణ్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు.



## ఉచిత మద్యం ఇవ్వలేదని వైన్‌షాప్‌లో దౌర్జన్యం

- గ్రిల్, ఫ్యాన్లు, బాటిళ్లు ధ్వంసం.. బెదిరింపులు

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 9,(ప్రజాతీర్పు):**

ఉచితంగా మద్యం ఇవ్వలేదన్న కారణంతో ముగ్గురు వ్యక్తులు వైన్‌షాప్‌లోకి చొరబడి దౌర్జన్యానికి పాల్పడి, షాప్ ఆస్తులను ధ్వంసం చేసి హత్య చేస్తామని బెదిరించినట్లు నిర్వాహకుడు విద్యాసాగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెద్దపల్లి హన్మంతునిపేటలోని లక్ష్మీ గణపతి వైన్స్‌లో ఈ ఘటన శనివారం రాత్రి చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఫిర్యాదు ప్రకారం సురభి కిరణ్‌రావు, శ్రీనివాస్‌రావు, పోలసాని సుధాకర్‌రావు షాప్‌లోకి బలవంతంగా ప్రవేశించి ఉచిత మద్యం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. నిరాకరించడంతో దూషిస్తూ బెదిరించి, గ్రిల్, సీలింగ్ ఫ్యాన్లు, మద్యం బాటిళ్లు ధ్వంసం చేసినట్లు ఆరోపించారు. ఘటనపై సీసీటీవీ ఫుటేజీ, ఇతర ఆధారాలు ఉన్నాయని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యాసాగర్ పోలీసులను కోరారు.



## అనారోగ్యంతో భూమ సమ్మక్క ముదిరాజ్ మృతి

- నివాళులర్పించిన గ్రామ ముదిరాజ్ సంఘం కుల పెద్దలు

**నర్సంపేట టౌన్ ఆగస్టు 9 (ప్రజా తీర్పు)**

దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో అనారోగ్య రీత్యా పిఆర్ ముదిరాజ్ సేవా సమితి గౌరవ సలహాదారులు జటబోయిన రాజు అత్తమ్మ సమ్మక్క అనారోగ్యంతో పరమాపదించారు. పిఆర్ ముదిరాజ్ సేవా సమితి గ్రామ శాఖ అధ్యక్షులు సోనబోయిన రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామ కుల సంఘం పెద్దలు దండు నరసయ్య దండు రవి ముదిరాజ్ లు మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. కనీసం ఉండటానికి ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి చెందిన భూమ సమ్మక్క ఆడ పిల్లలకు అండగా ఉంటామని తెలియపరుస్తూ వారి పవిత్రమైన ఆత్మ శాంతి చేకూరాలని ముదిరాజ్ సంఘం కుల పెద్దలు భగవంతున్ని వేడుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పి ఆర్ ముదిరాజ్ సేవాసమితి గ్రామ అధ్యక్షులు సోనబోయిన రాజు గౌరవ సలహాదారులు జట్టబోయిన రాజు ముదిరాజ్ కుల సంఘం పెద్దలు దండు నరసయ్య దండు రవి మాజీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు తేప్ప రాంబాబు జట్టబోయిన రవి దండు కుమారస్వామి డీకే దండు రవి భాష బోయిన వేణు భాషా బోయిన రాజు పోలబోయిన శివ ముదిరాజ్ పీఆర్ ముదిరాజ్ సేవా సమితి నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్ పాల్గొన్నారు..

# పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కేసీఆర్

- నల్లబెల్లిలో దివంగత మాజీ ఎమ్మెల్యే చిత్రపటానికి నివాళులు

**నర్సంపేట రూరల్, ఆగస్టు 9, ప్రజా తీర్పు ప్రతినిధి:**



తెలంగాణ ఉద్యమ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబాన్ని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరామర్శించారు. నల్లబెల్లిలోని పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసానికి చేరుకున్న కేసీఆర్.. ఆయన చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. పెద్ది సుదర్శన్‌రెడ్డితో తనకు ఉద్యమ కాలం నుంచి ఉన్న అనుబంధాన్ని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. పార్టీలో నిబద్ధత కలిగిన నాయకుడిగా, ఆత్మీయ సహచరుడిగా ఉన్న ఆయన మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటని పేర్కొన్నారు. పెద్ది కుటుంబానికి అండగా నిలవాలని బీఆర్ఎస్ ఇప్పటికే నిర్ణయించిన నేపథ్యంలో.. కుటుంబ సభ్యులకు పార్టీ అన్ని విధాలా సహకరిస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. పెద్ది సుదర్శన్‌రెడ్డి అకాల మరణంతో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు కేసీఆర్ ఎర్రవెల్లి నివాసం నుంచి నల్లబెల్లికి రోడ్డు మార్గంలో బయలుదేరారు. ఆయనకు ఉమ్మడి వరంగల్, జనగామ జిల్లాల పరిధిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలు ప్రాంతాల్లో ఘన స్వాగతం పలికారు. గ్రామాలు, పట్టణాల కూడళ్లలో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు కేసీఆర్ రాక కోసం ఎదురుచూశారు. దారిపొడవునా కేసీఆర్‌కు అభివాదం చేస్తూ 'జై తెలంగాణ.. జై కేసీఆర్' అంటూ నినాదాలు చేశారు. పలుచోట్ల భారీగా గుమిగూడిన పార్టీ శ్రేణులతో రహదారులు సందడిగా మారాయి. కేసీఆర్ వెంట ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి, అనిల్ జాదవ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, యాదవరెడ్డి, శంభీపూర్ రాజు, శేరి సుభాష్‌రెడ్డి, క్రాంతి కిరణ్ తదితరులు ఉన్నారు.



## అయ్యగారి పల్లి గ్రామంలో నూతన కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నిక...

**కురవి ఆగస్టు 09 (ప్రజా తీర్పు విలేఖరి)**

కురవి మండలం లోని అయ్యగారి పల్లి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జక్కుల మాధవి నాగన్న సమక్షంలో కమిటీ వేయడం జరిగినది.అయ్యగారిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ గ్రామ పార్టీ అధ్యక్షులు గా దొంగల జనార్దన్ రెడ్డి,ఉపాధ్యక్షులు బుర్ర బిక్షపతి,గ్రామ కార్యదర్శి గా మద్దినాల కొమరవెల్లి,గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులుగా జిన్న రమణ,కందిపాటి సురేష్,బుడిగ రవీందర్, పొన్నబోయిన వీరన్న, కాకి వీరన్న, పొన్నెబోయిన లక్ష్మీనారాయణ,పొన్నెబోయిన శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షులు గా తాడబోయిన లింగబాబు, గ్రామ యూత్ ఉపాధ్యక్షులు కాకి ప్రవీణ్,కార్యదర్శి బొల్లు వేణు,కమిటీ సభ్యులు గా బొబ్బల శ్రీకాంత్,బుడిగే అనిల్,షాగాని సందీప్,కందుల యాకన్న, బుర్ర భాను,నరసింగం యాకన్న,శ్రీపతి,పొన్నెబోయిన ప్రశాంత్,సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు గా బుడిగే సుభాష్,ఉపాధ్యక్షులు గా కడారి రమణయ్య,కార్యదర్శి నూకల రమేష్,కమిటీ సభ్యులు:- బుర్ర అరవింద్, బొల్లం వినోద్, జిన్న చింటూ, చిన్న అయిలయ్య, అక్కనపల్లి నవనీత్, కందిపాటి చరణ్, జిన్న వెంకటేష్,నాంపల్లి సతీష్,అయ్యగారిపల్లి గ్రామం బూత్ కమిటీలు 51 వ బూత్ బి ఎల్ ఏ బుడిగ రమేష్,కమిటీ సభ్యులు గజ్జి అనిల్ కుమార్ యాదవ్, దేశ్ముఖ్, కడారి వీరన్న,జక్కుల శ్రీనివాస్,అనంతుల ఉపేందర్, 52 వ బుత్ బి ఎల్ ఏ వడ్లకొండ రాములు, కమిటీ సభ్యులు దుస్స వీరేష్, వడ్లకొండ కొమురయ్య,చీకటి శ్రీనివాస్,పోన్నేబోయిన కోటయ్య,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొని స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరి అభిప్రాయాలతో ఈ యొక్క కమిటీలు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు కార్యకర్తలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.




## 1 టౌన్ ఎస్సైగా డి. రామకృష్ణారావు పదవి బాధ్యతల స్వీకరణ

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 9**

మంచిర్యాల జిల్లా నెన్నెలా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన డి. రామకృష్ణారావు ఈరోజు బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన 1 టౌన్ సిఐ శ్రీ కె. శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ, నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ, మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే పరిష్కరించాలని, నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బెల్లంపల్లి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. దీనికి స్పందిస్తూ నూతన ఎస్సై,డి. రామకృష్ణారావు మాట్లాడుతూ...తనకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా, క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని,ప్రజలకు సేవ చేస్తానని, బెల్లంపల్లిలో శాంతిభద్రతలను కాపాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1 టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొని నూతన ఎస్సై,కి శుభాకాంక్షలు తెలిపారూ.




## కోరుట్ల ఎస్సై శ్యామ్‌రాజ్‌కు బీజేపీ నాయకుల శుభాకాంక్షలు

**కోరుట్ల ఆగస్టు 09 (ప్రజాతీర్పు)**

కోరుట్ల ఎస్సైగా నూతనంగా నియమితులైన జి. శ్యామ్‌రాజ్‌ను బీజేపీ కిసాన్ మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అన్నాడి జలపతి రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మేన్నేని తిరుమల్ రావు, ఎస్.ఎన్. రెడ్డి, కొప్పెర లింగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్సై శ్యామ్‌రాజ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కోరుట్ల పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో శ్యామ్‌రాజ్ విజయవంతంగా రాణించాలని బీజేపీ నాయకులు అభిలషించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజా సమస్యలపై కూడా కొద్దిసేపు చర్చించారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**బీర్పూర్ ఆగస్టు9 (ప్రజా తీర్పు )**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో గోండుగూడెం గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ పురుక దీపకల్పన - రాంచందర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం స్థానిక ఆదివాసులు మరియు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆదివాసి హక్కులు జల్ జంగల్ జమీన్ కొరకు పోరాడి అమరులైన కొమురం భీమ్. రాంజీ గోండ్. బిర్సా ముండా. అంబేద్కర్ నినాదాలతో రాలి నిర్వహించి కొమరం భీమ్ విగ్రహం కు పూలమాలవేసి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు చిక్రం భీమ్రావు. తొడసం రాజు. ఉప సర్పంచ్ పెంద్రం సీతారాం. వార్డ్ మెంబర్లు పెంద్రం రాకేష్. చాకటి మణిరత్నం. గ్రామ పటేల్ పెంద్రం జలపతి. ఆర్క బీము. హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్. విద్యార్థినులు. ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఈ నెల 11న జగిత్యాల జిల్లా కళా కారుల బోనాల జాతర..

- పిలుపునిచ్చిన జిల్లా కళాకారులు...
- జగిత్యాలలో ఘనంగా జిల్లా కళాకారుల పోచమ్మతల్లి బోనాలు

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 9**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 11 మంగళవారం పోచమ్మతల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కళాకారుల సంఘం నిర్వాహకులు ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. పండుగ విశిష్టతను వివరించిన సీనియర్ కళాకారులు.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. తొలిసారిగా జగిత్యాల జిల్లాలో చేపడుతున్న ఈ బోనాల ఉత్సవాన్ని ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పాత బస్‌స్టాండ్ కాలేజీ మైదానం నుంచి ప్రారంభమయ్యే బోనాల ఊరేగింపు.. తహసీల్ చౌరస్తా, టవర్ మీదుగా పోచమ్మతల్లి దేవాలయం వరకు కొనసాగుతుందని అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి స్థానిక దేవిశ్రీ గార్డెన్స్ యందు జిల్లా కళా కారులచే వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు కలవని ఈ పండుగను విజయవంతం చేసి.. భవిష్యత్‌లో మరింత వైభవంగా నిర్వహిస్తూ జగిత్యాల గడ్డ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటుతామని పేర్కొన్నారు.



## భూమ సమ్మక్క మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించిన ముదిరాజ్ సంఘం నాయకులు

**నర్సంపేట టౌన్ ఆగష్టు 9 ప్రజా తీర్పు**

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో పిఆర్ ముదిరాజ్ సేవా సమితి గౌరవ సలహాదారులు జెట్టబోయిన రాజు అత్తమ్మ భూమ సమ్మక్క అనారోగ్యంతో మృతి చెందగా పి ఆర్ ముదిరాజ్ సేవా సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు సోనబోయిన రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో పి ఆర్ సేవా సమితి నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, గ్రామ కుల సంఘం పెద్దలు దండు నర్సయ్య ముదిరాజ్, దండు రవి ముదిరాజ్ లు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుల సంఘం నాయకులు మాట్లాడుతూ కనీసం ఉండటానికి ఇల్లు కూడా లేని నిరుపేద కుటుంబానికి చెందిన భూమ సమ్మక్క కుమార్తెలకు అండగా ఉంటామని తెలియపరుస్తూ సమ్మక్క ఆత్మకు శాంతి కలగాలని ముదిరాజ్ సంఘం కుల పెద్దలు భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ సేవా సమితి నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, పి ఆర్ ముదిరాజ్ సేవాసమితి గ్రామ అధ్యక్షులు సోనబోయిన రాజు, గౌరవ సలహాదారులు జట్టబోయిన రాజు ముదిరాజ్, కుల సంఘం పెద్దలు దండు నరసయ్య, దండు రవి, మాజీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు తేప్ప రాంబాబు, జెట్టబోయిన రవి, దండు కుమారస్వామి, దండు రవి, భాషబోయిన వేణు, భాషబోయిన రాజు, పోలబోయిన శివ ముదిరాజ్ పాల్గొన్నారు.



## సింగభూపాలెం ప్రాజెక్టుకు సీతారామ జలాలు మళ్లించాలి

- పాలకుల నిర్లక్ష్యంతో రైతులకు అన్యాయం: సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**సుజాతనగర్, ఆగస్టు 9 (ప్రజా తీర్పు):**

సింగభూపాలెం ప్రాజెక్టుకు తక్షణమే సీతారామ ప్రాజెక్టు నీటిని మళ్లించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం బృందంతో కలిసి సింగభూపాలెం ప్రాజెక్టును ఆయన పరిశీలించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా సింగభూపాలెం ప్రాజెక్టులో ప్రస్తుతం సుమారు పది అడుగుల మేర మాత్రమే నీరు చేరిందని, దీంతో ప్రాజెక్టు కింద సాధారణంగా సాగు చేసే రెండు పంటలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. ప్రతి ఏటా ఈ సమయానికి నాట్లు వేసే రైతులు ఈసారి చెరువు నిండకపోవడంతో నాట్లు వేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రాజెక్టు ఎప్పుడు నిండుతుందోనని రైతులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు నీరు అందుబాటులో ఉన్నప్పటికీ సింగభూపాలెం ప్రాజెక్టుకు నీరు అందకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు నీటిని వైరా రిజర్వాయర్ ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సింగభూపాలెం, తుమ్మలచెరువు వంటి ప్రాజెక్టులకు, చెరువులు కుంటలకు నీరు అందించకపోవడం అన్యాయమన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ జిల్లా రైతాంగానికి సాగునీటి విషయంలో న్యాయం జరగడం లేదని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టు నీటితో జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు, ప్రాజెక్టులను నింపి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే సింగభూపాలెం ప్రాజెక్టుకు సీతారామ ప్రాజెక్టు నీటిని మళ్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన ఉద్యమాన్ని ఉధృతం చే స్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి వీర్ల రమేష్, కాత్రాల తిరుపతిరావు, నర్రా శివరామకృష్ణ, బచ్చలికూర శ్రీనివాస్, కొండె కృష్ణ, చింతల శ్రీనివాసరావు, బాలు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కారు-బైక్ ఢీ.. ఇద్దరికి గాయాలు


**భీమదేవరపల్లి ఆగస్టు 09 (ప్రజా తీర్పు)**



ముల్కనూర్ సమ్మక్క గుట్ట వద్ద ఆదివారం కారు--ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. కాజీపేట మండలం మడికొండకు చెందిన ఈర్షవడ్ల కృష్ణ తన స్నేహితురాలు నజియాతో కలిసి కారులో ముల్కనూర్ వైపు వస్తుండగా.. బొల్లోనిపల్లికి చెందిన సందిల నరేష్ ద్విచక్ర వాహనంపై హుస్నాబాద్ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో సమ్మక్క గుట్ట వద్ద కారు బైక్‌ను ఢీకొట్టింది. అనంతరం కారు అదుపుతప్పి సమీపంలోని కల్వర్టును ఢీకొనడంతో నుజ్జునుజ్జయింది. ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వెళ్తున్న ఓ కుటుంబం అప్రమత్తంగా వ్యవహరించడంతో మరో ఇద్దరికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**నర్సంపేట రూరల్, ఖానాపూర్**
**ఆగస్టు 09, ప్రజా తీర్పు ప్రతినిధి:**



వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గద్దె వద్దబుధరావుపేటయువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో 66వఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకుని యువజన కాంగ్రెస్ పార్టీ జెండానుఘనంగాఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడేం ఎల్లగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై యువజన కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడేం ఎల్లగౌడ్ మాట్లాడుతూ, యువజన కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం మరియు ప్రజాసేవకు కట్టుబడి పనిచేస్తూ ప్రజల పక్షాన నిరంతరం నిలుస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువత ముందుండి పోరాడాలనిపిలుపునిచ్చారు.అలాగే యువజన కాంగ్రెస్ పార్టీ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా యువజన కాంగ్రెస్‌నుమరింతబలోపేతం చేసి, యువతను ప్రజా ఉద్యమాల్లోభాగస్వాములను చేయాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బుధరావుపేట గ్రామ సర్పంచ్ పెసరు రాణి గోవర్ధన్ రెడ్డి , పార్టీ అధ్యక్షులు లింగిడి వెంకటేశ్వర్లు , నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్సా ప్రశాంత్ పాల్గొని కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు, మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యువజన కాంగ్రెస్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "యువతే దేశ భవిష్యత్తు -- ప్రజాసేవే మన లక్ష్యం" అనే స్ఫూర్తితో, మన ప్రియతమ నాయకులు శ్రీ దొంతి మాధవరెడ్డి గారి నాయకత్వంలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు.

# కొమరం భీమ్ ఆశయాల స్ఫూర్తితో ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం : మంత్రి సీతక్క

- భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి
- ఆదివాసీ యువత విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- అశ్వారావుపేటలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 09**



భద్రాది కొత్తగూడెం :ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దానసరి అనసూయ (సీతక్క) హాజరయ్యారు. జిల్లాకు విచ్చేసిన మంత్రి సీతక్కకు ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, కొమ్ము డాన్స్‌లతో ఆదివాసీ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సీతక్క, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ తదితరులు ఆదివాసీ ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా అశ్వారావుపేట ప్రధాన కూడలికి చేరుకున్నారు. అశ్వారావుపేట ప్రధాన కూడలిలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి ఆవిష్కరించారు. అనంతరం కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం కొమరం భీమ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అశ్వారావుపేటలో కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆదివాసీ జేఏసీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఆదివాసీల పోరాట చరిత్ర ఎంతో గొప్పదని మంత్రి తెలిపారు . కాకతీయుల పాలనకు వ్యతిరేకంగా సమ్మక్క-సారలమ్మ చేసిన పోరాటం నుంచి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు, నిజాం పాలనకు వ్యతిరేకంగా కొమరం భీమ్ చేసిన పోరాటాల వరకు ఆదివాసీలు తమ హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి న్యాయంగా దక్కాల్సిన హక్కుల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి అన్నారు. ఏ కులానికీ, ఏ ప్రాంత ప్రజలకూ వ్యతిరేకంగా ఆదివాసీలు లేరని, తమకు న్యాయంగా రావాల్సిన హక్కుల కోసం మాత్రమే పోరాడుతున్నారని స్పష్టం చేశారు.

అడవిపై హక్కులు, భూమిపై హక్కులు, విద్య, ఉపాధి, గృహాలు తదితర ప్రాథమిక అవసరాలు ఆదివాసీలకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆదివాసీ ప్రాంతాల నుంచి తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చే ప్రజలను అధికారులు గౌరవంగా చూడాలని మంత్రి సూచించారు. పేదలు, చదువు లేని వారు తమ సమస్యలతో వచ్చినప్పుడు వారిని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరి వినతిని ఓపికగా విని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు . ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు వివిధ శాఖల ద్వారా సుమారు రూ. 1,200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాల శాఖల ద్వారా నియోజకవర్గానికి అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులను మంజూరు చేయించేందుకు తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కొమరం భీమ్ "జల్, జంగల్, జమీన్" నినాదంతో పోరాటం చేశారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు ప్రధాన అంశాలుగా నిలిచాయని తెలిపారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణలో ఆదివాసీ బిడ్డలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ యువత విద్యారంగంలో మరింత ముందుకు వెళ్లాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత అభివృద్ధి చెందితేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆదివాసీల భాష, సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, గోత్రాలు, జీవన విధానమే వారి అస్థిత్వమని మంత్రి సీతక్క అన్నారు. ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా తమ మూలాలను, మాతృభాషను, సంస్కృతిని, సంప్రదాయాలను మరచిపోకూడదని సూచించారు. మన భాష, మన వేషం, మన సంస్కృతి, మన సంప్రదాయాలే మన గుర్తింపు. వాటిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలి అని మంత్రి పిలుపునిచ్చారు. కొమరం భీమ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆదివాసీ సమాజ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి సీతక్క తెలిపారు.

**ఆదివాసీ సమాజ విద్యాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

ఆదివాసీ సమాజంలో ఐక్యత, చైతన్యం, విద్యాభివృద్ధి పెంపొందించాలనే లక్ష్యంతో అనేక సంవత్సరాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆదివాసీ సమాజానికి స్ఫూర్తినిచ్చే కార్యక్రమమన్నారు. ఆదివాసీ యువత విద్యారంగంలో మరింత ముందుకు వెళ్లాలని, ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో కొమరం భీమ్ పేరుతో ఏర్పాటు చేయనున్న అర్బన్ పార్కును మరింత అభివృద్ధి చేయడంతో పాటు అక్కడ గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయాలనే ఆకాంక్ష ఉందన్నారు. ఆదివాసీల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం భావితరాలకు తెలిసేలా మ్యూజియం,గిరిజన విద్యా వికాశం భవనం ఏర్పాటు చేయడానికి అవసరమైన సహకారం అందించాలని మంత్రి సీతక్కను కోరారు.

**ఆదివాసీ సంక్షేమం, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యత : కలెక్టర్ అంకిత్**

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఆదివాసీ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. కొమరం భీమ్ వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. కొమరం భీమ్, రాంజీ గోండు, సమ్మక్క-సారలమ్మ వంటి ఆదివాసీ వీరుల పోరాట చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల భాష, సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు విద్య, వైద్యం, మౌలిక వసతులు, ఉపాధి తదితర రంగాల్లో అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యం, ఐక్యతను పెంపొందించడంతో పాటు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పిస్తాయని కలెక్టర్ అన్నారు . ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు,ఆదివాసీ జేఏసీ నాయకులు, వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు, కొండరెడ్డి, నాయకపోడు తదితర గిరిజన వర్గాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఘనంగ ప్రపంచ ఆదివాసుల దినోత్సవం

- కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసిన ఆదివాసీలు

**( పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి) ఆగస్టు 9**



స్థానిక మండల పరిధి కొత్తపేట గ్రామం లో ఆదివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఆదివాసులు అందరూ ర్యాలీలో తండోపతండా లుగా వివిధ గ్రామాల నుంచి విచ్చేసి పాల్గొనడం జరిగింది. కొత్తపేట సెంటర్లో ఆదివాసిల సమక్షంలో మెస్సు రాజశేఖర్ జెండా ఎగరవేయడం జరిగింది . అక్కడనుండి తండోప తండాలుగా ఆదివాసీలందరూ కొమరం భీం విగ్రహాన్ని దగ్గరికి బయలుదేరి కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకోవటం జరిగింది. జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో అతను ఎట్లా అయితే పోరాటం చేశారో స్ఫూర్తితో ఆదివాసులంతా ఐక్యమత్యంతో కలిసి మనకున్న హక్కులను కాపాడు కుంటూ మన పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లవలసిన బాధ్యత అందరి మీద ఉందని అన్నారు ఈ కార్యక్రమం ఆదివాసీ మహిళలు యువతి యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవం బత్తిని ముండయ్య

కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్ )ఆగస్టు 09

**జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం**



దోమలకుంట అధ్యక్షుడిగా బత్తిని ముండయ్య : గ్రామ శాఖ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా బత్తిని ముండయ్య, ఉపాధ్యక్షుడిగా అన్నందాసు లచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా అన్నందాసు గంగయ్య, కార్యదర్శిగా బత్తిని గోపాల్, కోశాధికారిగా బత్తిని సత్తయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మండల పద్మశాలి సేవా సంఘం నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి, కుల బాంధవుల సంక్షేమానికి నూతన కమిటీ నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గాజుల గంగ మల్లేశం, ఉపాధ్యక్షులు గాలి పెల్లి సత్తయ్య, కార్యదర్శి భోగ గంగాధర్, కోశాధికారి భోగ గోపికృష్ణ, యూత్ అధ్యక్షులు సాంబారు లక్ష్మీనారాయణ మరియు పద్మశాలి కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాలను ఘనంగా ఆవిష్కరించిన డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్...

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్.వివేక్...
- ఎన్నో ఏళ్ల కల నేరవేరిందని గ్రామ ప్రజల హర్షం...
- విగ్రహాల ఆవిష్కరణ కు ప్రత్యేక చొరవ చూపిన తలకొప్పుల చంద్రయ్య...

**కురవి/సీరోలు ఆగస్టు 09 (ప్రజా తీర్పు విలేఖరి)**




ఏన్నో సంవత్సరాల పాటు,ఎన్నో ఆటుపోటుల నడుమ చివరకు ఆదివారం నాడు గ్రామ ప్రజల కోరిక,కృషి ఫలితంగా ఉమ్మడి కురవి మండలంలోని సీరోలు మండల పరిధిలోని కాంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎదురుగా గ్రామ సర్పంచ్ రేపాల యల్లమ్మ -వెంకట వీరయ్య అధ్యక్షతన,విగ్రహాల స్థాపన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డా.రామచంద్రు నాయక్ సహకారం తో ఆ మహనీయులు నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి. ఆర్ అంబేద్కర్,జ్యోతి రావు పూలే,బాబు జగ్జీవన్ రావు విగ్రహాలను డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ లాంఛనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి యస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్.వివేక్ హాజరయ్యారు.ఆ మహనీయుల గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది అని మరియు బోధించు - సమీకరించు - పోరాడు అనే సూత్రాన్ని అనుసరించాలని ప్రముఖులు అన్నారు.అనంతరం ఆ మహనీయుల త్యాగాలకు ఈ రోజు న భారత దేశం గర్వపడేలా,మహోత్తరమైన కార్యక్రమాలకు రూపకల్పన చేస్తుంది.విగ్రహాల ఆవిష్కరణ ను ముందుండి నడిపించిన దార్శనికుడు తలకొప్పుల చంద్రయ్య ని డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డా.రామచంద్రు నాయక్ మరియు ముఖ్య అతిథులు డి యస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్.వివేక్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది నలమాస కృష్ణ లు ఘనంగా సన్మానించారు.అనంతరం కమిటీ సభ్యులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేపాల యల్లమ్మ - వెంకట వీరయ్య,కార్యక్రమ నిర్వాహకులు తోట రమేష్,బొందిలి వెంకన్న లతో పాటు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవ రావు,ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి,అంబేద్కర్ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తప్పెట్ల వీరన్న,అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు,ఎం ఆర్ పి యస్ జిల్లా నాయకులు మిర్యాల శ్రీనివాస్, కళాకారులు మానుకోట ప్రసాద్,బండ వెంకన్న వారి బృందం,కొమ్ము శ్రీను,కొమ్ము వెంకన్న,సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడిగె లక్ష్మి నారాయణ,ఉపాధ్యక్షులు గంద్రాతి సత్యం,మాజీ మండల అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి,వెంకట వీరయ్య, గ్రామస్తులు, మహిళలు, యూత్ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, అంబేద్కర్ అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎలకంటి రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కౌన్సిలర్ పోరిక రాజు నాయక్

**ములుగు ఆగస్టు 9 (ప్రజా తీర్పు ప్రతినిధి):**

ములుగు మున్సిపాలిటీ పరిధిలో బండారుపల్లి గ్రామానికి చెందిన ఎలకంటి రమేష్ అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి కౌన్సిలర్ పోరిక రాజు నాయక్ 50 కేజీల బియ్యం మరియు ఆర్థిక సహాయం అందించి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పోరిక రాజు నాయక్ మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి స్థానిక యువకులు, తండావాసులు,గ్రామస్థులు, మరియు తదితరులు పాల్గొన్నారు



# మంథనిలో ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**మంథని, ఆగస్టు-09 (ప్రజాతీర్పు)**

యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంథని మండల కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట కాంగ్రెస్ జెండా వద్ద యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేడ్కర్ ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం మంథని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ యువతను రాజకీయాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తోందన్నారు. శ్రీనుబాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గంలో యువతకు పార్టీ బాధ్యతలు, పదవులు లభిస్తున్నాయని తెలిపారు. పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులుగా ఎదిగారని పేర్కొన్నారు. శ్రీధర్‌బాబు చొరవతో మంథని నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, రహదారుల విస్తరణ, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం, 50 పడకల ఆస్పత్రి, ఉచిత కోచింగ్ సెంటర్, చెరువుల అభివృద్ధి వంటి పనులు చేపడుతున్నారని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని సాధుల శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, మాజీ ఎంపిపి కొండా శంకర్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# భూ తగాదాలో ఇరు వర్గాల ఘర్షణ.. మహిళకు తీవ్ర గాయం

- 2015 ఒప్పంద పత్రం ఉన్నా న్యాయం జరగడం లేదంటున్న బాధితులు
- సర్పంచ్ వర్గం నుంచి ప్రాణభయం ఉందంటూ పోలీసులను ఆశ్రయించిన కుటుంబం

**జమ్మికుంట ఆగస్టు 09 ప్రజాతీర్పు**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం లక్మాజిపల్లి గ్రామంలో ఐదు గుంటల భూమికి సంబంధించిన వివాదం ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ కుటుంబానికి చెందిన రజితకు కాలికి తీవ్ర గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు బాధితులు తెలిపారు. బాధితుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. తమకు సంబంధించిన ఐదు గుంటల భూమి విషయంలో కొంతకాలంగా వివాదం కొనసాగుతోందన్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుని దాడి జరిగినట్లు పేర్కొన్నారు. దాడిలో తన భార్య రజిత పై సర్పంచ్ శ్రీనివాస్ దాడి చేయగా కాలుకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. ఈ భూమి వివాదానికి సంబంధించి గ్రామ పెద్దమనుషుల సమక్షంలో 2015లో జరిగిన ఒప్పందానికి సంబంధించిన పత్రం తమ వద్ద ఉందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. అయినప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. తమకు న్యాయం చేయడంతో పాటు రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ వల్ల తమ కుటుంబానికి ప్రాణభయం ఉందని బాధితులు ఆరోపించారు.ఈ భూ వివాదంపై పోలీసులు విచారణ జరిపి, ఇరు వర్గాల వాదనలు మరియు అందుబాటులో ఉన్న పత్రాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# పటాన్ చెరులో వర్కింగ్ జర్నలిస్టుల (TUWJ-IJU) సమావేశం

## జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

**సంగారెడ్డి,ఆగస్టు 09 (ప్రజాతీర్పు:ప్రతినిధి )**



తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీ యు డబ్ల్యూ- జే ఐజేయూ) పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు రామచంద్రాపూర్‌లోని లక్ష్మీ గార్డెన్స్‌లో జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఆర్.అనిల్ కుమార్ ఆదివారం తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా యూనియన్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తామని అన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలం, హెల్త్ కార్డుల విషయం కూడా చర్చించనున్నట్లు వెల్లడించారు. ఇంకా మిగిలిపోయిన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే (ఐజెయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే పైసల్ తో పాటు జాతీయ సభ్యులు, రాష్ట్ర సభ్యులు, రాష్ట్ర కమిటీ నాయకులు హాజరు అవుతున్నారు. జిల్లా కమిటీ నాయకులు, ఈసీ సభ్యులు, టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, చిన్న మధ్య తరహా పత్రికల సంఘం, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, ప్రెస్ క్లబ్‌ల అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు హాజరుకావాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక ఎజెండాగా ఈ సమావేశం జరుగుతున్నందునప్రతి ఒక్కరు సకాలంలో హాజరు కావాల్సిందిగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.



# నారాయణపూర్ రిజర్వాయర్‌కు రూ.20 కోట్ల నిధులు

- నిధుల విడుదలపై కాంగ్రెస్ శ్రేణుల హర్షం..
- సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**రామడుగు/గంగాధర, ఆగస్టు 09 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగమైన నారాయణపూర్ రిజర్వాయర్ అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేయడంపై చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. నారాయణపూర్ రిజర్వాయర్ కట్ట మరమ్మతులు, గ్రావిటీ కాలువల పూర్తి, బండ్ పటిష్ఠత వంటి పనులకు తాజా నిధులు వినియోగించనున్నట్లు నాయకులు తెలిపారు. గతంలో నారాయణపూర్ నిర్వాసితుల పరిహారం కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో రూ.23.50 కోట్లు మంజూరైన విషయాన్ని గుర్తుచేశారు. రిజర్వాయర్ అభివృద్ధి పనులు పూర్తయితే చొప్పదండి నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సుమారు 49,500 ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి మరో లక్ష ఎకరాలకు ప్రయోజనం కలుగుతుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్ సమస్యకు నిధులు మంజూరు చేయడంపై రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంత్రి మహేందర్, జవ్వాజి హరీష్, గోగూరి నాగభూషన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కోల రమేష్, సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ముద్దం నగేష్, కడారి మల్లేశం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పురుమల్ల మనోహర్, చిలువేరి నారాయణ, రోమాల రమేష్, సాగి అజయ్‌రావు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ నగర్ లో ఘనంగా బోనాల పండుగ మహోత్సవం

**(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి ప్రతినిధి) ఆగష్టు 09**

నేరేడ్మెట్ భగత్ సింగ్ నగర్ మాల అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవం అంగరంగ వైభవంగా జరుపుకున్న కాలనీ వాసులందరు ప్రతి ఒక్కరు భళారే అన్నట్టుగా మాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల ఉత్సవం కనుల పండగ జరిగింది. మాల అభివృద్ధి సంఘం అధ్యక్షులు సానది శంకర్,ప్రధాన కార్యదర్శి బాబురావు, ట్రెజరర్ రాచమల్ల శంకర్, ఇంకా కమిటీ సభ్యులు పాల్గొని సాంప్రదాయాన్ని తిలకం దిద్దినట్టు చూపించే విధంగా ఈ యొక్క ఉత్సవాన్ని ఎంతో ఘనంగా మరియు ఆనందంతో కుటుంబ సమేతంగా జరుపుకున్నారు. ఈ కారిక్రమంలో భగత్ సింగ్ నగర్ అభివృద్ధి సంఘం ప్రెసిడెంట్ సమాధి శంకర్ జనరల్ సెక్రెటరీ బాబురావు కోశాధికారి రాచమల్ల శంకర్, మరియు కమిటీ సభ్యులు మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోల్డ్ లోన్లకు గిరాకీ

## మార్కెట్‌లో ఎన్‌బీఎఫ్‌సీల దూకుడు

ముంబై, ఆగస్టు 8: బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు బంగారం తనఖాపై ఇచ్చిన రుణాలు ఈ ఏడాది జూన్ ఆఖరునాటికి రూ.3.42 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏడాది క్రితంతో పోల్చితే 69.3 శాతం పెరిగాయి. నిరుడు జూన్ ఆఖరుకల్లా రూ.2.02 లక్షల కోట్లుగా ఉన్నట్టు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజా గణాంకాలు చెప్తున్నాయి. మరే ఇతర రుణాల్లో ఈ స్థాయి వృద్ధి లేదని కూడా ఆర్బీఐ చెప్పడం గమనార్హం.

# వద్దన్నా.. వరివైపే!

- వర్షాభావంలోనూ వరి నాట్లు.. ప్రత్యామ్నాయ పంటలపై రైతుల అనాసక్తి
- శాస్త్రవేత్తల సూచనలు బేఖాతర్.. నీటి లభ్యతపై అధికారుల్లో ఆందోళన

**భీమదేవరపల్లి ఆగస్టు 09 (ప్రజా తీర్పు)**



వర్షాలు అంతంతమాత్రమే.. బోర్లు, బావుల్లోనూ నీటి నిల్వలు అంతంతే.. అయినా రైతుల అడుగులు మాత్రం వరి వైపే! వర్షాభావ పరిస్థితుల్లో వరి సాగుతో నష్టపోయే ప్రమాదం ఉందని వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పదేపదే సూచిస్తున్నా అన్నదాతలు పట్టించుకోవడం లేదు. మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### 5 వేల ఎకరాల్లో సాగుకు సన్నాహాలు

గత వానాకాలంలో మండలంలో సుమారు 12,500 ఎకరాల్లో వరి సాగైనట్లు వ్యవసాయ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోయినా సుమారు 5 వేల ఎకరాల్లో వరి సాగుకు రైతులు సిద్ధమైనట్లు అధికారులు చెబుతున్నారు. నీటి వనరులు పూర్తిస్థాయిలో నిండకపోయినా రానున్న రోజుల్లో వర్షాలు కురుస్తాయన్న ఆశతో నాట్లు వేస్తున్నారు.

### ఆరుతడి వైపు మళ్లించేందుకు యత్నాలు

వర్షాభావ పరిస్థితుల్లో వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పంటలు వేసుకోవాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తోంది. పెసర, కందులు, మిరపతో పాటు కూరగాయలు తదితర ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తోంది. ఇందుకోసం విత్తన మేళాలు నిర్వహించి రైతులకు ఆరుతడి పంటల విత్తనాలను అందుబాటులోకి తెచ్చింది. అయినా వరి సాగుపై ఉన్న నమ్మకంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది.

### కోతుల బెడద.. మరో కారణం

ఆరుతడి, వాణిజ్య పంటల సాగుకు కోతుల బెడద ప్రధాన సమస్యగా మారిందని రైతులు చెబుతున్నారు. పెసర, పత్తి, వేరుశనగ, కూరగాయలు వంటి పంటలను కోతుల గుంపులు ధ్వంసం చేస్తున్నాయని వాపోతున్నారు. ఆరు నెలలు కష్టపడి పంట సాగు చేసినా చేతికొచ్చే సమయంలో కోతుల బెడదతో నష్టపోవాల్సి వస్తోందని అంటున్నారు. ఈ కారణంగానే వరి సాగు వైపు మొగ్గు చూపుతున్నట్లు రైతులు చెబుతున్నారు.

### నీటి లెక్క తేల్చుకోవాలి

ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు చేసే ముందు రైతులు తమ బోర్లు, బావుల్లో ఉన్న నీటి లభ్యతను అంచనా వేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. పంట కాలంలో నీరు అందకపోతే పెట్టుబడి మొత్తం నష్టపోయే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని సూచిస్తున్నారు.

# నల్ల రోడ్డుపై తెల్లగీతల మధ్యే డ్రైవర్ల జీవితం...

**మంథని, ఆగస్టు-09 (ప్రజాతీర్పు)**



తండ్రి డ్యూటీకి వెళ్లేటప్పుడు పిల్లలు నిద్రలో ఉంటారు. తండ్రి తిరిగి ఇంటికి వచ్చే సమయానికి కూడా పిల్లలు మళ్లీ నిద్రలోనే ఉంటారు. రోజులు గడుస్తుంటాయి... నెలలు, సంవత్సరాలు గడిచిపోతాయి. పిల్లలు ఎప్పుడు పెరిగి పెద్దవాళ్లయ్యారో కూడా తెలియని పరిస్థితి. వారి బాల్యాన్ని దగ్గరుండి చూసే అవకాశం లేకుండా, వారి అల్లరిని ఆస్వాదించలేకుండా, వారి విజయాలను కళ్లారా చూసే భాగ్యం లేకుండా గడిచే బతుకు డ్రైవర్లది. కుటుంబం కోసం ఉదయం ఇంటి నుంచి బయలుదేరి, రాత్రి ఎప్పుడో తిరిగి వచ్చే డ్రైవర్... తన పిల్లల భవిష్యత్తు కోసం మాత్రం తన వర్తమానాన్ని త్యాగం చేస్తూనే ఉంటాడు. భార్య, పిల్లలు ఇంట్లో ఎదురుచూస్తుంటే... డ్రైవర్ మాత్రం స్టీరింగ్‌నే జీవితంగా మార్చుకుంటాడు. ఎండైనా, వానైనా, పగలైనా, రాత్రైనా ప్రయాణం ఆగదు. జీవితమంతా నల్ల రోడ్డుపై తెల్లగీతలు దాటడంలోనే ముగిసిపోతుంది... కానీ ఆ గీతల అవతల తన కుటుంబం కోసం ఎన్నో కలలు ఉంటాయి. డ్రైవర్ సంపాదించేది కేవలం డబ్బు కాదు... తన పిల్లల భవిష్యత్తు కోసం తన జీవితంలోని విలువైన క్షణాలను కూడా త్యాగం చేస్తాడు. స్టీరింగ్ పట్టుకున్న చేతుల వెనుక... కుటుంబం కోసం కొట్టుకునే ఒక తండ్రి గుండె ఉంటుంది. జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు 73960 21499.

# గల్ఫ్ పరిణామాలు కీలకం.. మార్కెట్ పల్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఆటుపోట్లకు లోనవుతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గినట్టే తగ్గి పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే పడుతూ.. లేస్తూ.. అంతకుముందు వారం ముగింపుతో పోల్చితే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 404.53 పాయింట్లు లేదా 0.51 శాతం పెరిగి 78,499.17 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 187.05 పాయింట్లు లేదా 0.76 శాతం అందుకొని 24,570.65 దగ్గర స్థిరపడింది.



# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

**( కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఆగస్టు 09**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని రాఘవపట్నం గ్రామ సర్పంచ్ కాసారపు భవాని రవింద్,పిలుపునిచ్చారు. ?ధర్మపురి నియోజకవర్గంలోని గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ" కార్యక్రమాన్ని ఆదివారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ కాసారపు భవాని అరవింద్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ మాట్లాడుతూ.?అంబేద్కర్ ఎంతో కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగారు. ప్రపంచ దేశాలు గర్వించే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించిన మహానాయకుడు ఆయన. బాబాసాహెబ్ కృషి వల్లే ఈనాడు అందరికీ రిజర్వేషన్ల రూపంలో సమాన హక్కులు దక్కాయి. ప్రజల్లో చైతన్యం నింపేలా ప్రతి ఆదివారంసామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మణ్, వేల్పుల రాజేష్ ఈ నామస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.? అనంతరం నూతనంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన చెవులమద్ది హరీష్,మరియు ఒరగంటి కుమార్ లు మాట్లాడుతూ..?దేశానికి అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, ఆయన చూపిన సమానత్వం, న్యాయం, సామాజిక సంస్కరణల మార్గం ఎంతో ఆదర్శనీయమైనవి అన్నారు. నామస్మరణ కమిటీ సభ్యులుగంగాధర మధుసూదన్ మాట్లాడుతూ ?అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం.?ప్రతి ఆదివారం నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగదేవిపల్లి సర్పంచ్ జలంధర్, న్యాయవాది చిర దిలీప్, చెవుల మద్ది మల్లేష్, శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు సిరికొండ తిరుపతి, వార్డు సభ్యులు చెవులమద్ది లలిత మల్లేష్,చెవులమద్ది నర్సయ్య,విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు ఎనగందుల రమేష్,ఒరగంటి కొమరయ్య,రాజలింగు, రాజయ్య,దసరాపు సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# ఆకతాయిల ఆగడాలకు అడ్డూ అదుపేది?

- పాఠశాలలు.. కళాశాలల వద్ద మైనర్ల వాహన విహారం
- విద్యార్థినులకు వేధింపులు.. ఉపాధ్యాయులను లెక్కచేయని వైనం
- పోలీసుల నిఘా కరువైందంటున్న తల్లిదండ్రులు

**భీమదేవరపల్లి ఆగస్టు 09 (ప్రజా తీర్పు)**

మండలం లోని పాఠశాలలు, కళాశాలల వద్ద ఆకతాయిల ఆగడాలు రోజురోజుకూ పెరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యాసంస్థల పరిసరాల్లో మైనర్లు వాహనాలతో చక్కర్లు కొడుతూ హల్‌చల్ చేస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారనే విమర్శలు వస్తున్నాయి. గతంలో పాఠశాలలు, కళాశాలల వద్ద పోలీసులు నిఘా పెట్టి ఆకతాయిలను కట్టడి చేసేవారని.. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు.

### నిబంధనలు గాలికి..

కొందరు విద్యార్థులు కళాశాలలకు యూనిఫాం, నిర్ణీత వస్త్రధారణ లేకుండా ఇష్టానుసారంగా వస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. హెయిర్‌స్టైల్, డ్రెస్సింగ్ విషయంలోనూ నిబంధనలను పట్టించుకోవడం లేదని పలువురు అంటున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే కొందరు విద్యార్థులు ఉపాధ్యాయులపైనే తిరగబడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల ప్రవర్తనపై కళాశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు చెబుతున్నారు.

### విద్యార్థినులకు ఇబ్బందులు




విద్యాసంస్థలకు వెళ్లివచ్చే సమయంలో కొందరు ఆకతాయిలు విద్యార్థినులను వెంబడిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్లపై మైనర్లు వాహనాలతో వేగంగా తిరగడం, గుంపులుగా చేరి చిల్లర చేష్టలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోందని స్థానికులు అంటున్నారు.

### బుల్లెట్లపై పెద్ద శబ్దాలు.. మద్యం మత్తులో డ్రైవింగ్

మండలంలో ఇటీవల ద్విచక్ర వాహనాలపై పెద్దపెద్ద శబ్దాలు చేస్తూ తిరగడం, మద్యం మత్తులో వాహనాలు నడపడం వంటి ఘటనలతో ప్రమాదాలు చోటుచేసుకున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. చిన్న వయసులో సరదాగా మొదలైన వాహనాల దూకుడు కొన్ని కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగిల్చిందని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదాల్లో కుటుంబ పెద్దలను కోల్పోయి కొన్ని కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా కష్టాల్లో పడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షణిక సరదా కోసం ప్రాణాలను పణంగా పెట్టే విధానానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

### మైనర్లకు వాహనాలిస్తే చర్యలేవీ?

మైనర్ల చేతుల్లో ద్విచక్ర వాహనాలు పెట్టడంపై తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. వాహనాలు నడిపే వయసు రాకముందే పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. గతంలో చిన్న వయసులోనే చిల్లర చేష్టలతో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు మండలంలో చోటుచేసుకున్నాయని, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు అవసరమని అంటున్నారు.

### అవగాహనతో పాటు కఠిన చర్యలు

పోలీసులు విద్యాసంస్థల వద్ద ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తనిఖీలు నిర్వహించడంతో పాటు ఆకతాయిల ఆగడాలను అరికట్టాలని విద్యార్థులు కోరుతున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావం, మహిళల పట్ల గౌరవం, క్రమశిక్షణ వంటి అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని తల్లిదండ్రులు సూచిస్తున్నారు.ఇప్పటికైనా పోలీసులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టకపోతే.. చిన్నచిన్న నిర్లక్ష్యాలే పెద్ద విషాదాలకు దారితీసే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రాక్టీస్‌లో మనదే పైచేయి

## లంక ఎలెవన్‌పై భారత్ విజయం

### మెరిసిన జైస్వాల్, గిల్




కొలంబో: శ్రీలంక పర్యటనలో ఉన్న భారత జట్టు శ్రీలంక క్రికెట్ ఎలెవన్‌తో జరిగిన మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌ను విజయంతో ముగించింది. రెండో ఇన్నింగ్స్‌లో లంక ఎలెవన్ నిర్దేశించిన 207 పరుగుల లక్ష్యాన్ని భారత్.. 45 ఓవర్లలో నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి పూర్తిచేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (61), శుభ్‌మన్ గిల్ (44) శతాధిక భాగస్వామ్యానికి తోడు ఆఖర్లో సిరాజ్ (15 బంతుల్లో 32 నాటౌట్, 1 ఫోర్, 4 సిక్సులు) మెరుపులతో భారత్ ఆరు వికెట్ల తేడాతో గెలిచింది. అంతకుముందు రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక 200/6 వద్ద డిక్లేర్డ్ చేసింది. నిషాంత్ ఫెర్నాండో (63), నిపుణ్ ధనంజయ (46) రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా (2/33), గుర్నూర్ (2/37) ప్రత్యర్థిని కట్టడిచేశారు. బంతితో రాణించిన జడ్డూ.. బ్యాట్‌తోనూ మెరిసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

**రెండు సెషన్లు ఆడినా..**

ఓవర్ నైట్ స్కోరు 357/6 వద్దే తొలి ఇన్నింగ్స్‌ను భారత్ డిక్లేర్డ్ చేయగా మూడో రోజు రెండు సెషన్లు ఆడిన లంకేయులు.. ధాటిగా రన్స్ రాబట్టలేకపోయారు. ఓపెనర్ నిషాంత్ బౌండరీలతో ఆకట్టుకున్నా టాపార్డర్‌లో అతడికి సహకరించేవారే కరువయ్యారు. తొలుత సిరాజ్.. రవీందు (8)ను వికెట్లముందు దొరకబుచ్చుకుని భారత్‌కు తొలి బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత ప్రసిద్ధ్.. పసిందును ఔట్ చేయగా గుర్నూర్.. పవన్‌ను పెవిలియన్ చేర్చాడు. నిషాన్‌తో పవన్ 51 పరుగులు జోడించి ఔటయ్యాడు. ఈ క్రమంలో అంజల బండారా (35), నిపుణ్ లంకను ఆదుకున్నారు.

**ఓపెనర్లు వేగంగా..**

స్వల్ప ఛేదనలో ఓపెనర్లే సగం పని పూర్తిచేశారు. తొలిరోజు వేలికి గాయమవడంతో క్రీజులోకి రాని గిల్.. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌గా వచ్చి తొలిటెస్టుకు ముందు తాను పూర్తిగా సన్నద్ధమయ్యానని చెప్పకనే చెప్పాడు. మరోవైపు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన జైస్వాల్.. సెకండ్ ఇన్నింగ్స్‌లో వేగంగా ఆడటంతో భారత్ దాదాపు ఐదు రన్‌రేట్‌తో లక్ష్యం దిశగా సాగింది. ఈ ద్వయం 90 బంతుల్లోనే 105 రన్స్ జోడించింది. గిల్ నిష్క్రమించగా జైస్వాల్ రిటైర్డ్ హర్ట్‌గా డగౌట్‌కు వెళ్లిపోయాడు. రిషభ్ (28), జురెల్ (17) వేగంగా ఆడలేకపోయారు. జడేజా (22 రిటైర్డ్ హర్ట్) ఇన్నింగ్స్‌కు ఊపు తీసుకురాగా చివర్లో సిరాజ్.. నువాంత వేసిన 45వ ఓవర్లో హ్యాట్రిక్ సిక్స్‌లతో మ్యాచ్‌ను ముగించాడు.

**సాయి స్థానంలోసర్ఫరాజ్**

గాయంతో శ్రీలంకలో టెస్టు సిరీస్‌కు దూరమైన సాయి సుదర్శన్ స్థానాన్ని ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ భర్తీ చేయనున్నాడు. ఈ మేరకు బీసీసీఐ ఆదివారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. సర్ఫరాజ్ చివరిసారిగా 2024లో న్యూజిలాండ్‌తో ముంబైలో జరిగిన టెస్టులో ఆడాడు.

**సంక్షిప్త స్కోర్లు**

శ్రీలంక ఎలెవన్: తొలి ఇన్నింగ్స్ 363/8 డిక్లేర్డ్, రెండో ఇన్నింగ్స్ 200/6 డిక్లేర్డ్; భారత్: ఫస్ట్ ఇన్నింగ్స్ 357/6 డిక్లేర్డ్, సెకండ్ ఇన్నింగ్స్ 214/4







# బసంత్ కొత్త చరిత్ర

## హైజంప్‌లో భారత్‌కు తొలి రజతం

## లాంగ్‌జంప్‌లో షానవాజ్‌కు కాంస్యం

యుజీన్ (యూఎస్ఏ): వరల్డ్ అథ్లెటిక్స్ అండర్-20 చాంపియన్‌షిప్స్‌లో భారత అథ్లెట్లు ఒకేరోజు రెండు పతకాలు సాధించి సత్తాచాటారు. హైజంప్‌లో బసంత్ కుమార్ మేఘవాల్, లాంగ్‌జంప్‌లో షానవాజ్ ఖాన్ పతకాలు గెలిచారు. భారత కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున జరిగిన హైజంప్ ఫైనల్‌లో బసంత్.. 2.21 మీటర్లు దూకి రజతం నెగ్గాడు. తద్వారా అతడు ఈ టోర్నీలో తలపడుతూ హైజంప్ విభాగంలో పతకం గెలిచిన తొలి భారత అథ్లెట్‌గా రికార్డులకెక్కాడు. స్వర్ణం గెలిచిన అల్జీరియాకు చెందిన అయాచితో పాటు మూడో స్థానంతో కాంస్యం సాధించిన ఒటిస్ (బ్రిటన్) కూడా 2.21 మీటర్లే దూకినా తొలి ప్రయత్నంలోనే ఈ హైట్‌ను క్లీయర్ చేసిన అయాచికి పసిడి దక్కింది. బసంత్ తొలిసారి ఫౌల్ కాగా రెండో ప్రయత్నంలో దూకాడు. ఇక లాంగ్‌జంప్‌లో 18 ఏండ్ల షానవాజ్.. 7.84 మీటర్లు దూరం దూకి కాంస్యం గెలుచుకున్నాడు. డేనియల్ ఇంజొలి (ఇటలీ- 7.97 మీ.) గోల్డ్ కొట్టగా మేసన్ మెక్‌గార్డర్ (ఆస్ట్రేలియా 7.96 మీ.) సిల్వర్ గెలిచాడు. ఈ పోటీల్లో భారత్‌కు చెందిన జితిన్ అర్జునన్ (7.59 మీ.) ఆరోస్థానంతో సరిపెట్టుకున్నాడు. కాగా బసంత్‌తో పాటు షానవాజ్ ఇద్దరూ భారత నేవీలోనే పనిచేస్తున్నారు. లాంగ్‌జంప్‌లోనూ షానవాజ్ ఈ టోర్నీలో దేశానికి తొలి పతకం అందించిన అథ్లెట్‌గా రికార్డులకెక్కాడు.

# కొరియా మాస్టర్స్ టైటిల్ కైవసం

బీడబ్ల్యూఎఫ్ కొరియా మాస్టర్స్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత యువ షట్లర్ అష్మిత చాలిహా అద్భుతం చేసింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్‌లో అష్మిత.. 14-21, 21-14, 21-14తో నాలుగో సీడ్ హాన్ జియాన్ జి (చైనా)ని ఓడించి తన కెరీర్‌లో తొలిసారిగా బీడబ్ల్యూఎఫ్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. 53 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో ఈ అసోం అమ్మాయి తొలి గేమ్‌లో ఓడినా తర్వాత వీరోచితంగా పుంజుకుని వరుస గేమ్స్‌లో ప్రత్యర్థిని చిత్తుచేసి విజేతగా నిలిచింది. ఈ విజయంతో అష్మిత.. కొరియా మాస్టర్స్ టైటిల్ గెలిచిన భారత తొలి షట్లర్‌గానూ రికార్డులకెక్కింది. క్వార్టర్స్‌లో టాప్ సీడ్ హినా అకెచి (జపాన్)కి షాకిచ్చిన ఆమె.. సెమీస్‌లో భారత్‌కే చెందిన రక్షితను ఓడించి తొలిసారి బీడబ్ల్యూఎఫ్ ఫైనల్‌కు చేరిన విషయం తెలిసిందే. కాగా 2024లో కొరియా ఓపెన్ సందర్భంగా గాయమై కుడికాలి మోకాలి శస్త్రచికిత్స తర్వాత కొన్నాళ్లపాటు విరామం తీసుకున్న ఆమె రెండేండ్ల తర్వాత అదే గడ్డపై టైటిల్ నెగ్గడం విశేషం. ఇక ఈ నెల 1న ముగిసిన తైపీ ఓపెన్‌లో భారత షట్లర్ తన్వి శర్మ విజేతగా నిలువగా వారం రోజుల వ్యవధిలోనే అష్మిత గెలుపుతో భారత్ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ బీడబ్ల్యూఎఫ్ టైటిల్స్ చేరినైట్టెంది. ఈ ఏడాది నలుగురు భారత ప్లేయర్లు (దేవికా, సింధు, తన్వి, అష్మిత) బీడబ్ల్యూఎఫ్ టైటిల్స్ నెగ్గడం విశేషం.




# ఆరుష్‌కు కాంస్యం




జైపూర్‌లో జరుగుతున్న 42వ సబ్ జూనియర్ నేషనల్ ఆక్వాటిక్ చాంపియన్‌షిప్స్‌లో తెలంగాణ స్విమ్మర్ ఆరుష్ దాస్ కాంస్యంతో మెరిశాడు. ఆదివారం జరిగిన బాయ్స్ 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఫైనల్‌లో ఆరుష్.. 29.44 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తిచేసి మూడో స్థానంతో కాంస్యం సాధించాడు. సాయ్‌లో స్విమ్మింగ్ కోచ్ ఆయుష్ యాదవ్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన అతడికి జాతీయ స్థాయిలో ఇదే తొలి పతకం కావడం గమనార్హం.



# 'కపాలి'లో కీలకంగా

నారా రోహిత్ హీరోగా రూపొందుతున్న పోలీస్ నేపథ్య సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ 'కపాలి'. హన్సిక మోత్వాని కథానాయిక. రామ్ గన్ని దర్శకుడు. కల్యాణచక్రవర్తి మంథినా, భానుకిరణ్ ప్రతాప నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని మేకర్స్ ఆనందం వెలిబుచ్చుతున్నారు. ఆదివారం కథానాయిక హన్సిక మోత్వానీ పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ.. ఈ సినిమాలోని ఆమె ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్న హన్సికను ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఈ కథలో ఆమె పాత్ర ప్రాధాన్యతను ఈ స్టిల్ తెలియజేస్తున్నది. ఆమె చుట్టూ ఉన్న మిస్టీరియస్ ఎలిమెంట్స్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ఈ చిత్రానికి నిర్మాణం: సప్త అశ్వ మీడియా వర్క్స్

# నాడు కలవలేకపోయా.. నేడు కలిసి నటించా..!

"విశ్వనాథ్ అండ్ సన్స్'లో సూర్యసార్‌తో కలిసి నటించడం నిజంగా నాకు అనుకోని వరమే' అంటున్నది కేరళ కస్తూరి మమితాబైజు. ప్రస్తుతం ప్రతిష్టాత్మక చిత్రాల్లో నటిస్తూ ఫుల్ ఫామ్‌లో ఉన్నది ఈ అందాల భామ. ఆమె సూర్యకు జోడీగా నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా ఈ నెల 14న విడుదల కానున్నది. ఈ సందర్భంగా కొచ్చీలో జరిగిన ఈ సినిమా ఈవెంట్‌లో సూర్య అభిమానిగా మారిపోయింది మమితాబైజు. 2015లో సూర్యను కలవాలని తాను ప్రయత్నించిన క్షణాలను ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నది. '2015లో నేను 8వ తరగతి చదువుతున్నాను. అదే స్కూల్‌లో మా అన్నయ్య 11వ తరగతి చదువుతున్నాడు. ఆ ఏడాది ఏదో సినిమా ఈవెంట్‌కి కొచ్చీలోని ఓ మాల్‌కి సూర్యసార్ వచ్చారు. దాంతో మా అన్నయ్య.. తన స్నేహితులతో కలిసి సూర్య సార్‌ని చూసేందుకు కొచ్చీ వెళ్లాడు. అప్పుడు అన్నయ్యతో కలిసి నేనూ కొచ్చీ వెళ్లాలని ట్రై చేశాను. కానీ అమ్మానాన్న వెళ్లనివ్వలేదు. ఆ తర్వాత సూర్యసార్‌తో దిగిన ఫొటోలను మా అన్నయ్య నాకు చూపించాడు. వాటిని చూసి నిరాశకు లోనయ్యాను. కానీ ఇప్పుడు ఆయనతో కలిసి ఓ సినిమాలో నటించాను. ప్రస్తుతం ఆయనతో కలిసి ఇక్కడ నిలబడ్డాను. ఇది నాకొక గొప్ప గౌరవం' అంటూ భావోద్వేగానికి లోనయింది మమితాబైజు.



# కాలాన్ని దాటి ప్రపంచాన్ని చుట్టివచ్చే యోధుడు



సినీప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఎస్ఎస్ రాజమౌళి 'వారణాసి' చిత్రం నుంచి రెండు ప్రత్యేకమైన స్టిల్స్‌ను మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం విడుదల చేసింది. ఈ స్టిల్స్‌లో మహేశ్ 'రుద్ర'గా నేచురల్ లుక్‌లో తొలిసారి ప్రపంచానికి కనిపించారు. పాలసంద్రంలో శేషపాన్పుపై సేదతీరే శ్రీమహావిష్ణువులా దట్టమైన అడవి మధ్యలో ఒక వెదురు తెప్పపై విశ్రాంతి తీసుకుంటున్న రుద్రను ఓ స్టిల్‌లో చూడొచ్చు. అలాగే.. కెన్యాలోని మసాయి మారా మైదానంలో జిరాఫీలు, క్రూరమృగాల మధ్య నిలబడి, వెనక్కి చూస్తున్న రుద్రను మరొక స్టిల్‌లో చూడొచ్చు. రుద్ర పాత్ర తీరుతెన్నుల్ని ఆవిష్కరించేలా ఈ రెండు స్టిల్స్ కనిపిస్తున్నాయి. 'వారణాసి' సినిమా సోల్‌ని కూడా సూచాయగా ఈ స్టిల్స్ చెబుతున్నాయి. కాలాన్ని దాటి ప్రపంచాన్ని చుట్టి వచ్చే ఓ వ్యక్తి ప్రయాణమే ఈ సినిమా అని మేకర్స్ చెబుతున్నారు. రాజమౌళి ఈ మేరకు తన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. 'అసాధ్యమైన కార్యాన్ని సుసాధ్యం చేసేందుకు జన్మించినవాడు రుద్ర. అతను చమత్కారి. సున్నితమైనవాడు. ఉగ్రరూపం దాల్చగలడు. ఉగ్రంగా కనిపించే పాత్రను ఎవరైనా పోషించగలరు. కానీ ఒకేసారి ఉగ్రంగా, సున్నితంగా అభినయించగలవారు తక్కువమంది ఉంటారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020